
7690

ఆంధ్రసర్వస్వము



౧ ౫

విషయ సూచిక

ఓదార్పు

(కీట్స్ "To——" తెలుఁగు)

[అనుముల వేంకటశేషకవిగారు, అష్టావధాని]

౧

దానిఁగూర్చి మనోహారి! తలఁపఁబోకు!
మించుకయుఁ గనులను నీరునించఁబోకు!
మొక్కఁడన్న నొకండె నిట్టూర్పువిడచి
పోవ నిమ్మది యెటకేనిఁ బోవనిమ్ము!

౨

అట్లు దుఃఖించుచున్నట్టు లగపడకుము
ప్రేయసీ! బాష్పబిందువు విడువు మొకటి,
దాన మానస దింతకు ధరణిఁ జచ్చి
పోవుటకె కాదె యింతకుఁ బుట్టె నద్ది?

౩


ఇంక నటులన యుంటివే యింత చిన్న
వోయి? యటులైన నేడ్వుము పొమ్ము! బాష్ప
బిందువుల నే నిడే లెక్క పెట్టుచుందుఁ
ప్రేయసీ! యది సుఖమిడుఁ పిదప నీకు.

౪

కంట జలబిందువులు రాలు కాలమందు
సూర్యకిరణప్రభల నవ్వఁ జూచుచుండు;
నీ రహస్యపుఁ బల్కుల నీటో? యంత
కన్నను మనోహరం బయి కానిపించు.

౫

ఇంత కఖిలము సుఖము కొకింత మున్న
కష్ట మొందుట స్వాభావిక మగుఁ గాన
మనముఁగూడ సుఖింతమోహమపత్రి, రమ్ము!
మనకు సుఖమన్న ముద్దుల మయము కాదె?



పత్రికా స్వీకారము

ఈదిగువపత్రికలు మాకార్యస్థాన మలంక రించుచున్నవి.

1 సఖి

ఈపత్రికయొక్క తొలిసంచిక మాకార్యస్థానము నలంకరించినది. ఇది సాహితీసమితివారిచే ప్రకటింపబడుచున్నది. మూడుమాసములకొకసారి గుంటూరునుండి వెలువడుచుండును. ఇందు సాహితీసమితివారి కథలు, నాటకములు, భావగీతములు, వ్యాసములు, మాత్రము ప్రకటింపబడుట చూడ సమితివారి ప్రత్యేకత్వమును ఆంధ్రప్రపంచమునకు చాటుటయే ఈపత్రికయొక్క పరమావధిగా దోచుచున్నది.

సాహితీసమితివారు కొంతకాలమునుండి నెమ్మదిగా భాషాసేవ చేయుచున్నారనుమాట నిక్కము. వీరి వ్రాతలయందు ఒక జనాకర్షణ యుండునట. కాని కొందరి వ్రాతలలో భావముగాని భాషగాని యుండదట. వీరు గిడుగు వేంకటరామమూర్తిపంతులు మొదలగువారి వ్యర్థవాదములకు దిగక విశేషలింగాచార్యునిమాదిరి తమ మతానుసారముగ పొత్తములు వ్రాసి వాఙ్మయమున బడవేయుచున్నారు. బాగోగులు చర్చించునది సంఘము. కాలము. ఈరెండును అనంతములే! ఏది యెటులయినను మంచికో చెడ్డకో ఆంధ్రవాఙ్మయముపై నీ సమితివారి భాషాసేవ గొప్ప దెబ్బతీయు ననుమాట నిక్కము.

సంవత్సర చందా రు **3-0-0** లు

వలయువారు సంపాదకులు. సఖి కార్యస్థానము గుంటూరు. అని వ్రాసిన బడయగలరు.

2 కృష్ణాపత్రిక

ఇది బందరునుండి వెలువడు వారపత్రిక. దీనికున్న ప్రచారము గౌరవము ఆంధ్రదేశమున మరియేయితరపత్రికకును లేదు. ఆంధ్రపత్రిక దైనికపత్రిక అను మాట కాని దానికిసాటి లేదనుమాటలు నే!

ఈపత్రిక 25 సం॥ రముల క్రిందను 1902 సంవత్సరమున కీర్తిశేషులగు [illegible]టాల [illegible] మీద దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి సంపాదకత్వమున పక్షపత్రికగా బయలుదేరినది. పిమ్మట కొంతకాలమునకు వారపత్రికగా మారినది. కొంతకాలము వేమవరపు రామదాసు పంతులుగారును డాక్టరు పట్టాభిసీతారామయ్యగారును దీనికి సంపాదకులుగా నుండిరి. నేడు దీనికి ముట్నూరి కృష్ణారావు గారు సంపాదకులు. పత్రికకేకాక వీరి సంపాదకీయములకుకూడ ప్రత్యేక గౌరవ మాంధ్రదేశమునకలదు. కీర్తిశేషులైన దామెర్ల రామారావుగారి ప్రోత్సాహమున నాడు [illegible] ప్రత్యేకాంధ్రశిల్ప పరిషత్ప్రదర్శనము తెరువబడిన నాటనుండె ఈపత్రికా ప్రకటనమునందు శాస్త్రీయమైన మార్పుగలిగి ప్రజలను మరింత ఆకర్షింప మొదలిడినది. ఈపత్రికయొక్క ముఖపత్రమును గూర్చి మాత్రమొకమాట నుడువకుండ నుండజాలము. అందు ప్రకటింపబడినది. కృష్ణవేణి. అది బెంగాలీఆర్టట. బందరువారనగా క్రొత్త పోకడలు పోవు స్వభావులు. వారికి మా బందరే బెంగాలని ఒక అహంభా

వను. అది బెంగాలీఆర్ట్లో మరియొక ఆర్ట్లో వారికే తెలియవలెను. కాని ఆంధ్రవిశ్వవిద్యాలయము వచ్చి ప్రత్యేకరాష్ట్రమును రానై యున్న రోజులలోకూడ ఆంధ్రుల ప్రత్యేకత్వము మరుగుపరచి పరసాంప్రదాయములను బాసినలగుట సంతాపకరము. ఈ కాలప్రవాహము వీరల నెంతవఱకు కొట్టుకొనిపోవునో?

ఈపత్రికయందు బౌద్ధ జైన చిత్రరువులును మత, సాంఘిక, రాజకీయ, ఆర్థిక సారస్వత కళా పరిస్థితులను గూర్చిన స్వతంత్ర వ్యాసములును భాషాంతరీకరణములును మహాపురుషుల జీవితములును కల్పనాకథలును వివిధవిషయములును ప్రకటింపఁబడుచున్నవి. "రసమంజరి" యను శీర్షిక క్రిందఆధునికులు వ్రాయుచక్కని భావగీతములు ప్రకటింపబడుచున్నవి. ప్రకటనలు వేయుటకు మంచిప్రభావముగలపత్రిక.

సంవత్సర చందా రు **4---0---0** లు

అర్థ సం॥ చందా రు **2---8---0** లు

ఈపత్రికతరపున ఆంధ్రసంవత్సరాది సంచిక మాదిరిని సంక్రాంతిపేరట నొకసంచికకూడప్రకటించుచున్నారట క్రొత్తగా.

వలయువారు సంపాదకులు కృష్ణాపత్రికా కార్యస్థానము మచిలీపట్టణము కృష్ణాజిల్లా అని వ్రాసిన బడయగలరు.

3 సమదర్శిని

విష్ణుదూషణమే తనను పరమశైవునిగఁ జేయునని నటుల తలవక "సమదర్శిని" తన నామము సార్థకము గావించు కొనుగాత! ఇది జస్టిసుపార్టీ పక్షమున పింజల. సుబ్రహ్మణ్యము శెట్టిగారిచేఁ బ్రకటింపఁబడు ద్వైవారపత్రిక జస్టిసుపార్టీ వారు కొంతకాలము "ఆంధ్రప్రకాశిక" మఱి కొంతకాలము "న్యాయదీపిక"లను ప్రకటించిరి. మఱల యెన్నికలు రానున్నవి. కావున నేఁడీ "సమదర్శని" పత్రికను ప్రకటింప మొదలిడిరి. ఇది ది 2-7-1926సంవత్సరం తేదీ నుండి వెలువడుచున్నది. ఈ "సమదర్శిని" పత్రికమంగళవారము శుక్రవారము వెలువడునట. ఈపత్రికయొక్కతొలిసంచిక మా కార్యస్థానమలంకరించినది ప్రత్యేకముగా బ్రాహ్మణేతరుల పురోభివృద్ధికొఱకును రానున్న యెన్నికలలో వారల హక్కులను సంరక్షించుటకును ప్రారంభింపఁబడిన ఈ పత్రిక మఱల యెన్నికల అనంతర మాగిపోక చిరస్థాయిగా తన శుభాశయములతో విలసిల్లుగాత! ఈపత్రికయందు బ్రాహ్మణేతరుల మత సాంఘిక రాజకీయాది యధికార సంపాదనమును గూర్చిన వ్యాసములు గలవు. ముందు ముందు కృషివాణిజ్య శిల్పాది పరిశ్రమలను గూర్చి కూడ ఈపత్రికయందు చర్చించుదురట ఈపత్రిక జస్టిసుపార్టీవారి మతానుసారముగ హిందూప్రజలయొక్క సత్వర స్వరాజ్యప్రాప్తికై కృషి సలుపనై యున్నది. పలువురు చందాదారుల నాకర్షించుటకయి సంవత్సర చందా రు **5---0---0** లు చేయబడినది కోరువారికి మాదిరిపత్రిక ఉచితముగా పంపబడును వలయువారు పింజల సుబ్రహ్మణ్యము శెట్టిగారు సంపాదకులు"సమదర్శిని" త్యాగరాయ మెమోరియలుబిల్డింగ్సు, నెం **14** రు మౌంటురోడ్డు, మదరాసు అని వ్రాసినఁ బడయుగలరు.

ఆంధ్ర సారస్వతము

[అయ్యలసోమయాజుల వేంకటసుబ్బారావుగారు]

(గతసంచికానుబంధము)

పార్శీ నాటకకంపెనీలు బయలుదేరి ముఖ్యపట్టణములలో నాటక మారంభించిన దాదిగ ఆంధ్రదేశమున నాటకములు వెలసెను. నాటకకంపెనీలు స్థాపింపబడినవి. కాని నాటకులందఱకు నాటకములపై అభిమానము లేదు. వేతనములకై చేరినవారు చాలమంది గలరు. విద్యాధికులు గారు పెక్కుమందికి ఉచ్చారణ సౌష్ఠవము లేదు. కొంతమందికి వారు చదువు పద్యములె అర్థము కావు. నాటక కంపెనీలు ఆంగ్లదేశమున భాష నభివృద్ధి పఱచి దేశమునకు నాగరికతను దెచ్చెనట. మన ఆంధ్రదేశముననో అటులకాదు. నటులకు నాటకమందు ఆసక్తి తక్కువ. భాషాజ్ఞానము స్వల్పము. భావములను ప్రదర్శింప శక్తి చాలదు. సంగీత మనిన ప్రియము హెచ్చు. సంగీత సారంగధర సంగీత హరిశ్చంద్ర మొదలగు నామములు గల నాటకములు బయలుదేరుచున్నవి. నాటకము సాధ్యమయినంతవరకు ప్రకృతి ననుసరించి యుండవలె ననియు పద్యము లనవసరమనియు తత్రాపి సంగీతము బొత్తుగా నుండకూడదనియు భావములను చూపి సామాజికుల నానందింప చేయుటకు గద్యనాటకములె చాలునని పలువుర యభిప్రాయము. అట్టి సమయమున విషాదాంతమగు విషాదకరమగు సారంగధర హరిశ్చంద్ర నాటకములకు సంగీతమెందుకు. నాటకములోని సంగీతము విషయమై విమర్శనములు జరుగుచున్నవి. నాటకములో సంగీత మనవసరము. గద్య నాటకములు మంచివి. కాని ఇప్పటి కంపెనీలు సంగీతము నేల నుపయోగించుచుండిరి. వారికి ధనమావశ్యకము. లేదేని కంపెనీ దివాలాతీయును. సామాజికులకు సంగీత మన ప్రీతి ఎక్కువ. నటుడు దీర్ఘము తీసినకొలది ఒన్సుమోరులు హెచ్చు అగుచుండును. సభికుల నానందింప చేయుటకు నటులు అర్థసందర్భము నువదిలి అక్షరములను సాగదీయ నారంభింతురు. కాబట్టి కంపెనీలు విమర్శకుల మాటలను పెడచెవుల బెట్టినవి.

నాటకమును వ్రాయునప్పుడె రచయిత తననాటకము ప్రదర్శనమునకొ కావ్యచిత్యమునకొ నిశ్చయించుకొనవలసియున్నది కాబట్టి ఈవివాద ఇప్పట్లో తీరునది కాదు.

ఇక విమర్శనమున నేమొ చూతము. "అరోచకులు సతృణాభ్యవహారిణులు అని రెండువిధములు" (సారమును గ్రహించువారు కొందఱు గ్రుడ్డిఎద్దు చేను మేయునట్లుండువారు కొందఱు) అని కవుల విషయమయి వామనాచార్యుడు వ్రాసెను. ఇందులో సారగ్రాహులు ముఖ్యులనెను.

పూర్వము విమర్శనము లేకపోలేదు. ఉన్నది. ప్రత్యేకముగ గ్రంథరూపముగ లేదు—సంస్కృతమునకూడ గలదు-

1. ఉపమా కాళిదాసస్య భారవే రర్థగౌరవమ్

2. బాణోచ్ఛిష్టం జగత్సర్వమ్

3. పురా కవీనాం గణనా ప్రసంగే కనిష్ఠికాధిష్ఠిత కాళిదాసా। అద్యాపి తత్తుల్య కవేరభావా దనామికా సార్థవతీ బభూవ

4. నిర్గతాసు నవా తస్య కాళిదాసస్య సూక్తిషు

5. యం బ్రహ్మాణమియం దేవీ వాగ్వశ్యేవానువర్తతే

6. కారుణ్యం భవభూతిరేవతనుతే

7. భాసోహాసః కాళిదాసోవిలాసః

8. కాదమ్బరీరసజ్ఞానాం ఆహారోపి నరోచతే

9. కాశీఖండ మయఃపిండం నైషధం విద్వదౌషధ

మిత్యాది పండితోక్తు లన్నియు విమర్శనముక్రిందనె వచ్చును. అలంకార గ్రంథములలో కావ్య గుణదోషముల కుదాహరణములుగ మహాకవుల గ్రంథములనుండి లక్ష్యముల నిచ్చునపుడు ఆలంకారికులు నిష్పక్షపాతముగ చెప్పిరి. "కాంచీగుణస్థానమనిందితాయాః" అనునపుడు నితంబప్రదేశమునకు కాంచీగుణస్థాన మన్వయించదని వామనుడు ఖండించెను.

ఈవిధముననె తెనుగునకూడ విమర్శన మున్నది. గ్రంథాదిని పూర్వకవిస్తుతిలో కవులు పూర్వులను పొగడిరి. కుకవులను పేర్కొనపోయినను నిందించిరి. ఇంతియ కాక—

1. "మహిమ మున్ వాగనుశాసనుండు సృజియింపఁ"

2. అల్లసాని వాని అల్లిక జిగిబిగి ముక్కు తిమ్మనార్య ముద్దుపలుకు

3. కేవల కల్పనాకథలు కృత్రిమ రత్నం.

4. చిన్నన్న ద్విపద కెరుగును.

5. బమ్మెర పోతరాజుకృతి భాగవతంబు జగద్ధితంబుగాక Etc

6 సహజపాండిత్య భాషా విశారదుండు సకలాంధ్రలక్షణ చక్రవర్తి

7. వచియింతు వేములవాడ భీమన భంగి నుద్దండలీల

8. ఉపరసాపరతీగెలుచే

(౪) నవశిక్షార్థ—శిల్పము తాండవమాడ నాదవే పికాపీభూత భేతాళము ల్" మొదలగునవి ఆంధ్రమున గలవు. పరోపియు వాఙ్మయమును చదివినదాదిగ హైందవులందును ఆంధ్రులయందును గూడ విమర్శనాభిరుచి హెచ్చయ్యెను. కాని కొంతకాలము విమర్శన మనిన దోషనిర్ణయమె ప్రధానముగా నుండెను. ప్రస్తుతము విమర్శకులు విశాలదృష్టితో గ్రంథములను పరీక్షించుచున్నారు. పూర్వము అరసున్నలు సరిగా వాడెనా లేదా రేఫశకటరేఫమైత్రి చేసెనా అఖండయతియున్నదా మొదలగు భాషావిషయములనె వర్ణించుచుండిరి. కాని కథాసంవిధానము, రసపోషణ, పాత్రాపోషణ ఔచిత్యము మొదలగు ముఖ్యవిషయముల నంతగా చూడరైరి.

విమర్శకుడు నిష్పక్షపాతిగ నుండవలెను. గుణదోషములను పరిశీలించవలెను. కవికాలమునాటి పరిస్థితులను కవియభిప్రాయమును గ్రహించి కావ్యమును విమర్శించుట న్యాయము. కవి సానుభూతి కలిగియుండవలెను. విమర్శకుని పని కావ్యము నున్మూలించుటగాదు. కావ్యమును సానుభూతితో పరీక్షించి కవి యుద్దేశ్యముల ఔచిత్యానౌచిత్యములను నిర్ణయించుట మంచిది. విమర్శకుని పని ఖండనము కాదు.

ఇటీవల విమర్శగ్రంథములు వెలువడుచున్నవి "సాక్షి" విమర్శనమే. నాటి పాశ్చాత్య భాషావిమర్శ వ్యాసములు లెంకున్నవి. ఎడిసన్ స్పెక్టేటరు మోస్తరుగా నున్నది. కాని ఎడిసన్ శైలి ... లు శైలి. స్పష్టత దీనికి ... సాక్షి వ్యాసముల శైలి ... ఎడిసన్ శైలిని సరిపోల్చిన గాని ఒక్కొక ... ఒకే సంగతి అనేకవిధములుగ చెప్పి పాఠకుల హృదయమున గాటముగ నాటుకొనునట్లు చేయుటకు పదములు బడబడమని వార్లుచుండును. అది కారణమున ... శైలి ... పరి ... భావమును గ్రహింపలేకపోవుట తట ... ది. వ్యాసము లన్నియు వివా ... ంశములపై యున్నవి. సాక్షితగా ... గుణదోషము ... విమర్శకుడు. ఎ... శైలిని ఆదర్శముగా తీసికొనవచ్చును. సాక్షిశైలి అట్టిది కాదు.

ప్రస్తుతము విమర్శకులచి ... చిన విషయములు రెండు. భావగీతములు గ్రాంథిక వ్యావహారికవాదా.

భావగీతములు ఆంగ్లమున ... పోయములతోను విద్యాకులతోను ... గురజాడ అప్పారావుగారు ఇట్టివి వ్రాసిరి. భావగీతములు అనగా భావప్రధానగీతములు లయి యుండవచ్చును. పద్య

మానిన భావమే ప్రధానముగా గలది. భావము ప్రతికావ్యమునకే ముఖ్యము ఇట్టి పద్యములకు ఆంగ్లమున లైటుపోయట్రీ అని కూడ వాడుదురు.

ఈ గీతములు చాల మనోహరములుగ నుండును మాసపత్రికలలోనివి ప్రచురింప బడుచున్నవి. కొన్ని పద్యములలో భావము పాఠకులకు సులభముగా గోచరము కాదు. అందుచేత ఇవి అనవసరమనెడి విమర్శనలు బయలుదేరవచ్చును. ఈ భావగీతములను వ్రాసినవారు భావములను సూచించుచు పద్యములను చదువగా నేను వింటిని. ఈ పద్యము లుండి తీరవలెనని అనుకొంటిని.

రెండవవిషయము భాష. భాష ప్రవాహమువంటిది నాగరికతాభివృద్ధియైన కొలదియు విదేశములతో సంబంధము హెచ్చగుచున్న కొలదియు అన్యభాషాపఠనము ననుసరించియు మార్పులు చెందుచునే యుండును. క్రొత్తపదములు వచ్చుచుండును. ప్రాతవి అంతరించుటయు లేక అర్థభేదము నొందుటయు తటస్థించును. అనుకూలమయ్యేనేని విదేశపదములను దేశభాషలోనికి మార్చుకొందుము లేదేని వానినే స్వేచ్ఛగా నుపయోగింతుము. భాష మనుష్యులు తమ యభిప్రాయములను పరస్పరము తెలియపర్చుకొనుట కుపయోగించుకొనెడి సాంకేతికములై మనుష్యు నాగరికతాభివృద్ధి నొందినకొలది భాష కూడ అభివృద్ధి నొందవలెను.

ఆంగ్లమున 16 వ శతాబ్దిని ఆస్కము, చీకు మొదలగు విమర్శకులు పదప్రయోగమును గురించియు ప్రాసమును గురించియు చర్చించిరి మార్లో, షేక్సిపియరు మొదలగు కవులు స్వతంత్రముగా నాటకములను వ్రాసిరి. బెన్ జాన్సనుడ్రైడను ప్రభృతులు కాసిజమునకు పోరాడిరి కాని నానాటికి రొమాంటిక్ కవులు వృద్ధినొంది కవనము స్వేచ్ఛగా చేసిరి.

ఆంగ్లేయులు 19 శతాబ్దిని ఆంగ్లభాషను నిరూపించి(Standar English or Modern English) అని స్థిరపర్చిరి ఆవిధముననే ఆంధ్రభాష కూడ కావలసి యున్నది. కాబట్టి ఆంధ్రభాషను (Standarix) చేయుట ఆంధ్రుల కవశ్యకర్తవ్యము.

మహాశయులారా నేను వ్రాసిన విషయములు సంపూర్ణముగా నుండకపోవచ్చును. వ్యవధిలేదు సామగ్రి చాలదు. కావున సంగతులన్నియు సరిగా చర్చింపబడియుండవు. నా ప్రథమోద్యమునని నిరుత్సాహపఱుపక నన్ను మన్నించి గుణములని స్వీకరించుటకు మిమ్ము ప్రార్థించి ఇంతటితో సెలవు తీసికొనియెదను.

గౌతమి

[వారణాసి లక్ష్మీనారాయణశాస్త్రిగారు]

సీ. గోష్పదక్షేత్రమహిమయు కోటిలింగ
నాయకక్షేత్రమహిమయుఁ గలసియుండ
నిత్యపావనివై వాహినీమతల్లి!
గౌతమీ! బారుదువుపుష్కరాదికాలములను.

మ. అలరన్ వేకువ చల్లగాలి గడు నం
దం బొప్ప నేతెంచు కీ
తలగల్ శోభిల నింద్రనీలమణి చం
దానన్ జలం బొప్పఁ దె
న్నులురమ్యస్థితిగూర్పఁ బ్రాహ్మణులు స్నా
నస్థానముల్ దీర్చ శో
భిలు నిన్నుం గని మ్రొక్కి తీరవలె దే
వీ! గౌతమాపత్యమా!

చ. చండగభస్తికిన్ జగము
శైల శిరస్థలిపై శతాబ్దముల్
నిండెడువేళ నీ యలల
నీరసగంధవహాళితంబులై
దండడివచ్చు నొడ్డునకుఁ
దా మునివాకరుఁడ స్త శైలమం
దుండెడువేళ కొడ్డుదరి
నొందుటఁబందెనుఁ గొన్నచాప్పునన్.

ఉ. ఆతపబాధచేఁ గలిగి
నట్టి పిపాస శమింపఁగోరి నీ
పూతజలంబుఁ ద్రావ్రు ఖగ
మున్ దగ విష్ణుపద ప్రవర్తన
ఖ్యాతికి జంక దన్నమును
గన్ జపియింపను నేర్చినట్టి యా
భూతలవర్తి మానవుల
పూజ్యతఁ జెప్పగ నేల! గౌతమీ!

శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారి జీవితము

[నిడుదవ్రోలు వేంకటరమణగారు బి. యే]

(గత సంచికానుబంధము)

నీతిమాల మూఁడు భాగములు:—

ఇది పద్యములతో నకారాదిక్రమమున రచియింపఁబడినది. టిప్పణము గూడ నాచార్యులవారే రచించిరి. ఇదియుఁ పాఠశాలోపయోగమే యని వేఱ చెప్పనక్కఱ లేదు. దీనిఁ గూర్చి సంజీవని వ్రాసిన విషయ ముదహరించెదను. ఇందుఁ బ్రథమ భాగము1872సంవత్సరముననే వెలువడినది.

-నీతిమాల

"ఇం దఱువదియైదు పద్యంబులకా

రాదిక్రమమునఁ గ్రొత్తగా రచింపఁబడినవి. ఇందులకుఁ జెప్పఁబడు టీక కూర్పఁబడి మూలముతోఁ బ్రత్యేకముగాఁ జేర్పఁబడినది. ఇప్పాత్త్రము కర్తయొక్క పాండిత్యము నుద్ఘోషించుటయే గాక శ్రద్ధతోఁ జదువువారికి నసాధారణ పదపదార్థ పరిజ్ఞానం బొదవెడును. ఇందువల్లనే యీ గ్రంథము మిగులఁ గఠినశైలి గలది యని మూర్ఖులు పెక్కండ్ర కుపేక్షణీయము గాకుండవచ్చును. కాని, అన్వయసౌలభ్యమునకై యీగూఢ పద్యములయొక్క ప్రతిపాదంబు నొక్కొక్కవాక్యముగాఁ గుదర్పఁబడియున్నది. చక్కని నీతిని మిక్కిలియులరించుచున్నది. ఆలోచింపఁగా నస్యగ్రంథ సంగ్రహణకరణముకంటె నిది చాల మేలైన దని యెన్నఁదగును. కీర్త్యార్జితము కంటె స్వార్జితం బుత్కృష్టమనుట స్పష్టమేగదా!"

ఆ. భా. సంజీవని. పత్రిక—౬
ఆంగీరసనామసంవత్సర ఫాల్గుణ శు ౧౫
(తే 14 మార్చి 1873)

పదార్థనామకోశము:—ఇది సంస్కృతాంధ్ర ద్రవిడ మహారాష్ట్రభాషాసహితం బగు నిఘంటువు. ఇదియు నాచార్యులవారు పాఠశాలల నిమిత్తము రచించిరి.

సతీధర్మసంగ్రహము:—ఇది స్త్రీలకొఱకు భారతాది గ్రంథములనుండి సీతారామాచార్యులవారే చేర్చి ముద్రించిరి.

బాలబోధము:—ఇది బాలురకొఱకు రచింపఁబడినది. ఇందు పాఠములే గాక సంకలనము వ్యవకలనము గుణాహార భాగహారములను గణితశాస్త్ర సూత్రములును, సంవత్సరములు, ఋతువులు నెలలు మొదలగు సకలవిషయములును గలవు. ఇది కొర్నంచి సుబ్బరాయలు నాయనివారును, సీతారామాచార్యులవారునుకలిసి రచించిరి.

ఇంతియేకాక భానుకవి రచితమైన శృంగారమంజరిని బరిష్కరించియు, సుప్రసిద్ధాంధ్ర గ్రంథములకుఁ బీఠికలను వ్రాసియు నాచార్యులవారు నిరుపమాన మగు భాషాసేవ నొనర్చిరి.

ఇంతియే కాక పాటు రచించినవి.

ప్రపన్నపారిజాతము:—ఇది 1887 సంవత్సరమున నాచార్యుల వారి షష్టిపూర్తి సమయంబున వ్రాయఁబడినది. ఇం దఱువదిపద్యములు గలవు.

త్రిలింగలక్షణశేషమను ప్రౌఢవ్యాకరణము:

నిఘంటువులను బూర్తిచేసిన వెనుక భారతాది సకలాంధ్రగ్రంథవిచారణచే గలిగిన తమ యోగవిజ్ఞానమును లోకులకే వినియోగింపఁ దలంచి యాచార్యులవారీ గ్రంథము రచించిరి. అంతకుమున్నె బాలవ్యాకరణ మొకటి ప్రసిద్ధమై యున్న కతమున నిది లఘుగ్రంథము, దానివెనుక నాచరింపవలయు నను తలంపుతోడను నాచార్యులవారు దీనికి నామకరణము చేసి

యుండును. బాలవ్యాకరణమునందు శేషించిన లక్షణములను వ్రాయుటచేఁ గాఁబోలు దీనికిఁ ద్రిలింగలక్షణశేషమని పేరుంచిరి. ఎట్లయినను నిది విద్యార్థులకు మిక్కిలి యుపయుక్తమగు గ్రంథము. కావుననే పైని వివరించిన గ్రంథములలో నేదియు వ్యాప్తిలో లేకున్నను, నీగ్రంథము మాత్రము, వారి నిఘంటువుతో నిలిచి వ్యాప్తిలో నున్నది.

బాలవ్యాకరణమును ప్రౌఢవ్యాకరణమును గలిపిన యెడల నొక మంచి వ్యాకరణము తెలుఁగునకు, గాఁగలదు. ఆచార్యులవారట్టి ప్రయత్నము మొదలుపెట్టిరో తెలియరాకున్నది. ఇదియును సంస్కృతసంధిపరిచ్ఛేదాదులుగ విభజింపఁబడి సూత్రభాషతోడనే వ్రాయఁబడినది.

శబ్దమంజరి:—ఆచార్యులవారు దీనిని సంస్కృతశబ్దమంజరి పోలికను తెలుఁగుభాషకు రచించిరి. ఇందున కొన్ని శబ్దములకు విభక్తిరూపములును ధాతురూపములును నొసంగఁబడినవి. క్రీ. శ 1902 లో, దిరిగి ముద్రణ మగుటవలననే దీని ప్రాశస్త్యము తేటపడుచున్నది.

ఇట్లు ప్రమాణముగఁ దీసికొన నర్హమైన నిఘంటువునే కాక, పాఠశాలలలో నేమి, స్వయముగా నేమి చదువుకొను వారలకు నుపయోగపడున ట్లనేక గ్రంథములు వ్రాసి యాచార్యులవారు కృతకృత్యులైరి. ఆచార్యులవారిట్లు గ్రంథరచనమునందే తమ కాలము గడపి క్రీ. శ 1891 మార్చి 20 తేదీని పరమపదించిరి. వారి మరణమువలన నాంధ్రపండితలోకమున గొప్పకొఱత వాటిల్లెను.

సీతారామాచార్యుల వారింతటి గొప్పనిఘంటువు వ్రాసినను వారు విశేషించి శ్రమచేసినది లేదనియు వంతకు మున్నుఁ దెనుఁగునఁగల ప్రాఁతనిఘంటువు మొదలగువానిలోనుండి పదములు గైకొనిరనియు, వారి నిఘంటువులో లేనిపదములు వందలకొలంది గలవనియు, మనవారిలోఁ గొందఱి యభిప్రాయము. కాని యట్టియభిప్రాయము నంగీకరించుటకు ముం దాచార్యులవారు నిఘంటు వెట్లు రచించిరో, ఆకాలమున నిఘంటురచన కనుకూలముగ నున్నదో లేదో విచారించుట యుక్తము. ఇంతియ కాక యంతకుమున్ను తెలుఁగున నిఘంటువుల స్థితి యెట్లున్నదో విచారించుట కూడ యుక్తముగాన తొలుత నాంధ్రనిఘంటువుల చరిత్రము కొంత వ్రాయుచున్నాఁడను.

(సశేషము)

ఋతు షట్కము

[టి. కోదండరాములుగారు]

వసంతము

చ. అలరు వసంతుఁ డంతటను
నన్నులమిన్నుల కెల్లవేళలన్
వలపు మరింతగాఁగ చిరు
వాక్కులఁగోయిలఁ వేడ్కగానమున్
అలయిక సేయ పుష్పములు
హాసముగుల్కగ శీతవాతమున్
చలమునఁ బంపు పూఁ బొదల
చాసలు తాపముఁబోవఁ జేరివన్.

గ్రీష్మము

గీ. ఎండమెండయ్యె తాపంబు నిండెనెందు
విరహిణీజన చిత్తముల్ విసిగిపోయె
పక్షిజాలంబు గూండ్లనె బంఢియుండె
గ్రీష్మమెల్లెడ గాన్పించె భీష్మమగుచు.

వర్షర్తు

గీ. ఆకసము చింములు పడినయట్లు గాగ
మింటినుండియు మంటికి మేలిమిగను
వన్నగంబులు వ్రేలాడు చున్నయట్లు
భూమిపై బిందెలో నీరుఁబోసినట్లు
వచ్చె వర్షంబు లెంతయు వడిగనపుడు.

శరదృతువు

గీ. వెన్నెలకే నిండె నెల్లెడ వన్నెలిడుచు
చల్లకాలంబు వరికించి చతురమతులు
చంద్రికాజాలసంతతుల్ చవులుగొలువ
వెడలి విహరింపసాగిరి వేడ్కతోడ.

హేమంతము

గీ. చలిచలియటంచు బాలకుల్ సాంధ్యవేళ
దుప్పటంబులు మైనిండ గప్పికొనుచు
నిదురబోయిన యువకులు నిదురరాక
నీరజాక్షుల కౌగిండ్ల నిల్తు రపుడు.

శిశిరఋతువు

గీ. ఇదియె చల్లనికాలంబు ఇదియె శిశిర
రుతువటంచును యువకులు జతలుగూడి
వనవిహారములందును వారికేళి
జొక్కుదురునూత్న దంపతులెక్కుడుగను.



[పండిత పెనుమెత్స సత్యనారాయణరాజుగారు]

(గతసంచి కనుబంధము)

పాలకు లేభాష వారున్నారో యా భాషాపదముల నేకములు పాలితుల భాషలలోనికి జేరుట సహజము. దానం జేసియే ప్రస్తుతము భారతదేశపు వివిధభాషలలో నాంగ్లభాషాపదములు చేరియున్నవి. అవి కవులచే వాడబడినవి. వాడబడుచున్నవి. వాడబడగలవు. వాడినచో తీరవలయును.

ఈరహస్యము నెఱింగినవాడు కావుననే అప్పకవి దేశాభాషావిశేషంబులను ప్రకరణంబున దనగ్రంథములో

క. క్షితి మ్లేచ్ఛభాషకృతి గ
ర్హితమగున ట్లెల్ల సీ ధరిత్రిని దాసీ
సుతిరోసి విడువగూడదు
సతతము వ్యవహారహానిసంధిలుకతనన్

అని శాసించినాడు. శాసించుటయే కాక తన శాసనమునకు బలముగా పెద్దన తిమ్మనల చాటువుల నుదాహరించుకొన్నాడు.

మ. ....సెబాసహో హరి హాకంగాఖూబుఖోడాకితే తును కేభాయు లభాయి కే ములికి యుంనుర్ మింటికిన్ బోవుచున్'

శా. కళింగదేశనృపతుల్ కాకుఝ్ఝు కిసోమణి నూయాభీను ములూకుటోలు కుహుటూమూయూసటాజామా కేమాయస్నే యమహేయుటంగ్రు దివిరంభా జాయునిన్ యిత్సునిన్' అని

అనుకరణమునం దన్యభాషాపదములను వాడవచ్చును గావున నిట్టె కవు లిరువురు నట్లు వాడిరి కాన అన్యభాషాపదములు ఛందోబద్ధము కావింపగూడదను. అని కొందఱు పండితులు వాదించుచున్నారు. అయ్యో! ఎంతయవిమృశ్యకారిత! మానవుమాటిరీతియుపోలె నేకవిత్రయమును దలచుచున్నారు? వారిగ్రంథములనుండియు నాంకీ బాగ్వేడగు కవిరాజశిఖామణి నన్నెచోడమహారాజు కుమారసంభవము నుండియు నన్యభాషాపదప్రయోగములను జూపిన సంశయముండదు గదా! ఒక యాదికవుల ప్రయోగములనేల మధ్యకవులయు, ఆధునికకవులయు, వర్తమానకవులయు అన్యభాషాపదప్రయోగములను వేనవేలు చూపగలను. కాని గ్రంథవిస్తరభీతిచే దిక్ప్రదర్శనము గావించెదము—

అప్పుడు సకవి, సపండితుండు అన్యభాషాపదముల ఛందోబద్ధము కావింపగూడదనునో చూచెదము:—

1 నన్నెచోడమహాకవి కుమారసంభవము

అఱవము—వేల, విరవి, కులిరు.

కన్నడము—వందల, వెంచ, ఒ
ప్పము, దేసి, తుంతుర్వసి.

2 నన్నయభట్టు భారతము

సీ. ...రమ్యభూషణాలంకృత స్త్రీ
సహస్రంబుఁ గాంచన శిబికాసహస్రంబు
చిత్ర లలిత గతి నొప్పనే నూఱు గాడేలు
సింధుజ బాహ్లీక కాంభోజ పారసీక.

కన్నడము—కేసరు—తాప్రు.

3 తిక్కన భారతము

నెత్తావి సుడియుంగ, మోవి, అగర్వు,
గిండమువు గండరించు ఉపకాయి లోఁ దన
కొదవిన తోరహత్తము సూపి సీసాని

4 ఎఱ్ఱన భారతము హరివంశము

గిట్టివాసితి. రెట్టి

5 నాచనసోమన ఉత్తరహరివంశము

టోపి, దాగంటోయి తలారి వాని
మొదుటం దాఁగంగనీ కేటికిన్

6 పెద్దన—మనుచరిత్ర

మిహి వసిండి పరుఁజు మోదా
కేలఁకుల తావు గుజ్జరి వెన్ను కేవడంబు
రాగ నొప్పారు పైఠాణంబు సింగిణి

7 తిమ్మభూవరుఁడు పరమయోగివిలాసము

దవళోర్ధ్వ పుండ్రముల యందుఁ
గడుఁగ దిరుమార్ణ మొప్పు

8 కాకమాని మూర్తికవి రాజవాహనవిజయము, పాంచాలీపరిణయము

నలామునీకునమదండిడరాజవిరాజ
మాన హెజేబు, హుజూరు వేదండసిఫ:
కన్నబిడ్డల తేవఁ గాందిశీకులఁ బోవ బంగారు
తాయి మారంగతాయి.

9 ధూర్జటి కాళహస్తిమాహాత్మ్యము

నిజమాడు దేవరనిజకృపామహిమఁ
జెన్నారు నాయిల్లు బిడారు నీకుశివార్చన
మాకు జేసు

10 చేమకూర వెంకన్న విజయవిలాసము

ఈబిడారు మృగీమద శ్రీ బిడారు

11 రామరాజభూషణుఁడు వసుచరిత్రము

ఇమ్ముల్తైమరు హజరాము తైచెలు
వొందు మసలిమానులు

12 పింగళి సూరన్న కళాపూర్ణోదయము

వ. కృష్ణుని హజారము
ఖండా, దసిలీ,

13 ఋగ్వేదకవి వేంకటచలపతి చంపూ రామాయణము

సూళగరి సూళగేలి
ముస్తీదు.

14 ముక్కుతిమ్మన పారిజాతాపహరణము

హసాదు

15 కంకంటి పాపరాజు ఉత్తరరామాయణము

హసాదు

16 శ్రీనాథుఁడు నైషధము హరివిలాసము
వీథినాటకము

ఆవినోదంబు లాహోయలావికావరు.
ఖుసిమీజాన్ బజారు—

17 కూచిమంచి తిమ్మకవి నీలాసుందరీపరిణయము

చిల్కా బాబా వజీరు

18 కనుపర్తి అబ్బయామాత్యుఁడు అనిరుద్ధచరిత్ర

సీ. జలినంబుతోఁ జేటీ—పంచణీహాసము
భిన్నమునువారు, గానిగుడినముఁ
గలువంబు దొర చల్ల-గాలి వజీరులు
పూనిరస్తాను చవాను గోఁటవఁ
బెంపుమీఱువసంత-షేషువాహుజురు-న
మ్మంచి చెలావ-కిహు నరుదలుప
నెమ్మిఁగోవెల వి-శాసదారుగములు క
ట్టిచీటమాడముల్నాడు పేయు

గీ. సరణికావాలురంగు రుఘశ్రీపుటములు
రహిఁగనటియించుచిలుక హిందాకి నక్కి
కెంజిగురు సైపు కేల నంకించుకొంచు
మదును పాదుసాహోదండుగదలెనపుడు

19 కవిరాజు శుకసప్తతి

ఫరంగులతోడి నెయ్యము
తలారికి ఖులావ్ర ధగిడ్డీకే యనుమాట

20 అయ్యలరాజు నారాయణ హంసవింశతి

బాబాసు, హేమాహేమీ, నాదొర
గుద్దు సంబళికెళందల పోఁత ఫిరంగులో
ఫరంగి భామ, జాఫ గాజినుఁడు పలంగుపోషు
ఖరీతు నడికట్టు, బడా వగలఁజెంది, ఇ
క్లె పెక్కులు. అన్యభాషాపదముల క్రిగం
థము రత్నాకరము—

21 గోపినాథుఁడు రామాయణము

జోహారులొనంగి

22 అడిదము సూరన్న కవిజనరంజనము

జెండాలవంకలి తాకు డాలునిగిడి

23 చిట్టకవి నారాయణ విరంగరాజుచరిత్ర

కారుశేఖస్వ మెచ్చిపసి కారుశేషు
వ్సరకారులో జమీందారుల

24 పిండిప్రోలు లక్ష్మణకవి చాటుధార

పిలగోరు తుఫాను షైసులందు,
(విజీవిగము గురబాడవారిది)

25 తరిగొప్పల మల్లన చంద్రభానుచరిత్ర

తాళి

26 కృష్ణరాయలు ఆముక్తమాల్యద

ఖంగణా

27 మల్లిభార్గవుఁడు

బత్తాళి

28 మంచన

ముడి

29 రంగనాథుడు రామాయణము

నరిగ

30 బహుజనపల్లి సీతారామాచార్యులు

శబ్దరత్నాకరపీఠిక

శ్రీశైలము కర్నూలు జిల్లా ఆత్మ
కూరుతాలూకా ఆత్మకూరుహెడ్క్వార్టరు
నిరువదిమైళ్ళ దూరమున నున్నది—

31 కల్లూరి వేంకటరామశాస్త్రిగారు

సుప్రార్థప్రకాశిక — సుకిస్మృతి

ఐదవపారంబున విద్యనేర్చి నిను
సంతఖానముం జేసె

32 వంగోలు వేంకటరంగసోమయాజి
ఉగాదిసంచిక—రాక్షస
కింగ్ జార్జి చక్రవర్తి మహాభారతాం
బాభిరక్షిత

33 కొక్కొండ వేంకటరత్నం
ఉగాదిసంచిక—రాక్షస
జర్మను లింగిలీషు

34 వేదము వేంకటరాయశాస్త్రిగారు
కథాసరిత్సాగరము
ఆక్రాండయుడివాగమున దివ్యమైన
తోటవేయించెను
దానికిఁ బ్రకృతి నుత్తై యడివారం

35 తిరుపతి వేంకటేశ్వరులు శ్రవణానందము
గుంటూరుసీమ
తగుకలక్టరు, పరదేశసంచారకరణ
మ్మునకరైలు పెద్ద తపాళ్లీలు దారుఁడై పే
రుగొన్న కోటపల్లె తాణాకు వాత్మై ఆసి
సభలుచేసి లెక్చరు లనేకములొసంగి పకారా
ములుగారిపుత్రుండటబీ, యే బీయ్యై ప్లీడరి
దాఁకన్ వచ్చిన మేటియుంట

36 శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు
గీతాఁరహస్యము
వానిహక్కు—
ఇంగ్లీషు పాఠశాల

37 పానుగంటి లక్ష్మీనరసింహారావు గారు
ఆనందవాచకాలు
ఒకరోజు ఖాళీ యయ్యెను. దరఖా
స్తు సుమారు, మొ॥ పెక్కులు—

(సశేషము)

ఋతుమాల

[జూలూరి తులశమ్మగారు]

తే. చైత్రరాజింక రామికి చింతతోడ
నున్న వనకాంత కొకవార్త విన్నవింప
వచ్చె కోయిల యెంతేని మచ్చికలర
కొలదిధ్వనితోడఁగూసెకుహూయటంచు.

అట్టి యవ్యక్తమధురిమ నాలకించి
యెంతొరహిమించి పులకించి సంతసించి
వింత దళుకొత్త సవలెత్తి వేడ్కహత్తి
పోవ నున్నట్టి ప్రాణంబు పొందుపరచు.

గతిని జివురుల సలసల్ల కండ్లు దెలచి
ప్రాతవస్త్రంబులూడిచి క్రొత్తలైన
పట్టుపుట్టంబులనుగట్టు పగిది మెరసి
తనదు చెలికత్తెలకువేగ దెప్పునీరాక.

దెబ్బనోయన వసవంక్తి తేట గలిగి
చివురు చేతుల సలదూతఁ జేరబిల్చు
దారి ముత్యాలకెంపుల దోరణాల
లీలవనవాటికలు సొంపు గ్రాలుచుండె

లతలఁ దరువుల నరవిరి వ్రతతికొంత
మొగ్గదొడిగిన తీవల మొత్తమొకట
నిండఁ బూచిన వందిళ్ళ నెలవు లొకట
పూతలోనుండి తలజూపు లేతపిందె.
లార వేయేల లేమావి తరువుపైన
నుండి చివురుల మేయుచు నొక్కపికము
పాడఁదొడఁగెను మిత్రమా పాటయొకటి
యెంత మృదుతరగానమో యెరుకపడదు.
యెంత మోహనమంత్రమో యెరుకపడదు
యెంత చక్కనిరసమో యదెరుకపడదు
యెంత చక్కనిహాయియో యెరుకపడదు
యెంతవింతైనమృదులమో యెరుకపడదు.
యెంత రుచిగలవస్తువో యెరుకపడదు
యెంతవిలువగలాదియో యెరుకపడదు
యెంత యాలింపఁదృప్తియో యెరుకపడదు
యెందుసేర్చెను యుప్పిక యెరుకపడదు.
యెందుబుట్టెనో తన్నాద మెరుకపడదు
శిశువులకుదెల్పు తద్రుచి పశువులకును
ఫణులకును దెల్పుచరములామణుల కెరుక
యెందు మూడులు ననలతో నిండిపూచు.
మలయపవనుండు వీచును మందగతిని
గొందమత్తుమ్మెద కదుపులు గోరి పాడు
యెట్టి దొనగులనైనను బానగు హాయి
యెట్టి మూఢులమనసైన నింపుజెందు.
అట్టి సంగీతలహరిచే నవనినెల్ల
హర్షపులకల నొందించె నోరపికము
యీదినంబునఁ దా లేది యింపుమీర
పాడఁదొడఁగెనుతననేర్పుప్రచురపడఁగ.

(సశేషము)

సాహిత్యమీమాంస

[శ్రీపాద కామేశ్వరరావుగారు ఎం. ఏ. ఎల్. టి]

(గతసంచికానుబంధము)

ఆర్యసాహిత్యమున శృంగారము

పై నుదహరించిన ప్రేమను వర్ణించుటకు కాళిదాసప్రభృతి మహాకవులు శృంగారరసము నవతరింపజేసి అనేకభావభంగుల నిరూపించిరి. ఈవర్ణనల జూపి చాలమంది ఆర్యసాహిత్యమున ఇంద్రియలౌల్యము వర్ణింపబడలేదా అని ప్రశ్నింతురు. అట్టివర్ణన కలదు. కాని పూర్ణచంద్రునియందలి కళంకమురీతి నది తోచుచున్నది. కాళిదాసు చెప్పినట్లు "మలినమపి హిమాంశోర్లక్ష్మ లక్ష్మీంతనోతి"

అట్టివర్ణనలు సాహిత్యమునకు శోభాయమానము లని చెప్పనొప్పును. చంద్రుడున్నచో కళంక మాతని శోభను

హెచ్చించును. చంద్రుడు లేకున్న కళంకము కళంకముగనే ఉండును. ఆర్యసాహిత్యమున సుధానిధివలె కావ్యరసముండును. కావున అట్టి కళంకము రసోదయమునకు వ్యాఘాతము కాజాలదు. అన్ని కావ్యములందును అట్టివర్ణన లుండవు. ఆర్యకవులు రసస్వభావమును చక్కగా నెరిగినవారు కావున ఏ రసముచే నెట్లు హృదయముల కరిగింపవలెనో, కావ్యసమాప్తి అగుసరికి ఏ రసము స్థాయీభావము నొందవలయునో, నిపుణతతో గుర్తించి కావ్యముల రచింతురు. అందుచే కొన్నిటియందు కరుణారసము, మరికొన్నిటియందు వీరరసము, ఇంక కొన్నిటియందు వేరొకరసమును ప్రాధాన్యత చెందును. కావ్యమం దెన్నిరసముల కల్పించినను అవి ప్రధానరసమునకు వ్యాఘాతము ఘటింపనేరవు. అంతర్విరోధములేని రసములకు సమావేశము కలుగుటచే కావ్యము భిన్నరసాలంకృతమగుచు సమాప్తి యగుసరికి స్థాయీభావ మొందిన ప్రధానరసమే స్ఫురించును. కావుననే "వాక్యం రసాత్మకం కావ్యం" అని ఆలంకారికులు నిర్వచన మొనర్చిరి.

స్త్రైణశాసనము

హిందూసంఘమున దంపతీప్రేమ వ్యవస్థానుసార మెట్లు పరివర్తితమగునో దిగ్దర్శనముగా వివరించితిమి. ఉత్కృష్టకుటుంబములయందు పతియెడ పత్నికి అనురాగము ఏకనిష్ఠయై అతిశయించినకొలది పతికిగూడ పత్నిపై ననురాగము పెరుగుచుండును. ఇట్టి దృష్టాంతము అతి విరళము—సీత రాముని ప్రేమించినట్లు శ్రీరాముడు నామెను గాఢముగా ప్రేమించెను. పతియెడ ఏకాన్తరక్తయై జీవితము వెళ్ళబుచ్చుట సతికి సానుకూలమగును. కాని పత్నిప్రణయపాశైకబద్ధుడై ఇతరకర్తవ్యముల నుపేక్షించుట పతికి యుక్తకర్మము కాదు. ఆమెయెడ మిక్కుటమగు అనురాగము పక్షపాతమును చూపుట స్త్రీలోలత్వమగును* అట్లొనరించినచో సంఘమున

* ఈ వాక్యమును చదివి చదువరులు నాపై కోపగింతురేమో? ఇట్టిభావన అతి సంకుచితము (Narrow) పక్షపాతపూరిత మని యెంచెదరు కాబోలు. కాని పతిపత్నులు అనన్యానురాగ సంకలితుల మని బద్ధకంకణులైనచో ఇతరధార్మిక సాంఘిక, నైతికవ్యవస్థలు నిర్వహింపబడ నేరవు. అత్యధికభావానురక్తి అపాయజనకము, కావున, "అనాసక్తుడవై సుఖింపుమని" కావ్యములు ఘోషించుచున్నవి. దుష్యంతునకు శకుంతలపై అధికానురాగ మున్నదనియే మన మెంచవచ్చును. అతడు తనకర్తవ్యమును మరచెనా? "నాకు సముద్రవలయిత యగు నుర్వివలెనే శకుంతల ప్రియమైనది" నెను. పురుషుడు స్త్రీకి వశుడైనచో ప్రాచ్యప్రతీచ్య సంఘములకు భేదమే యుండదు. కామినీప్రేమవాగురుల జిక్కి కర్తవ్యమును పురుషుడు త్యజింపరాదు. శ్రీరాముడు ఆదర్శముగా గొని పత్నిప్రతిరూపమును హృదయమున నిల్పెను. అనురాగమెంతైన యుండవచ్చు; లౌల్య ముండరాదు. అది గుణము. ఇది దోషము

కల్లోల మావిష్కరించి తీరును. గృహస్థు భరింపవలసినది కేవల మతనిభార్య మాత్రమే కాదు, కుటుంబమునంతేయు నాతడే భరించి పోషించవలయు. ఆతడు రాజైనచో విశాలసామ్రాజ్యమునకు పతి యగును, అందలిజనుల నందర నుద్ధరించుభార మాతనిన్నెత్తిపై బడును. పత్నీకర్తవ్యము కుటుంబసీమను దాటిపోదు. పతికర్తవ్యమోయైట ప్రాకి ప్రపంచమంతట విస్తరించును. ఇట్టి కర్తవ్యతాజ్ఞానమును మదినిల్పి భార్యాసక్తిని వశమందుంచుకొనుటపురుషున కావశ్యకము. ఇట్లు చేయలేకంటన మేఘదూత యందలి యక్షునకు దేశాంతరవాసము ప్రాప్తించెను. అతని అగాధప్రేమను అజరామరమగు కాళిదాసులేఖిని కావ్యరూపమున చిత్రించియుంచెను. ఇంకొకదిక్కున గనుడు—శ్రీరాముడు ప్రజానురాగవశవర్తియై సీతను వనములకంపినందున ఆతని కామెపై ప్రేమలేదని తలపవచ్చునా? గాఢమగు పతిప్రేమ నార్యులు పతిభక్తి యందురు; గాఢమగు పత్నీప్రేమను పత్నీభక్తి యనరు. స్త్రైణత, స్త్రీలోలత, అందురు.

స్వాధీనత—స్వేచ్ఛావ్యవహారము

హిందూసంఘమందలి స్త్రీపురుష వ్యవస్థల కొంతవడి వర్ణించితిమి. తత్సంఘ సంఘటనమును బట్టి మానవప్రకృతియందలి పశుభావము వికాసము చెందనేరదనుట

నిర్వివాదాంశము. సకలదేశాచారములు మానుషత్వమును దేవత్వమును పోషించుట కనుకూలించుచున్నవి. కావున వాటి యధీనమున నుండుట మానవులకు విధి. స్త్రీపురుషులు మానుషసీమను దాటకుండునటుల వారిని నియమబంధముల నిల్పుటయే సంఘనీతి సంఘకౌశలముల ముఖ్యోద్దేశము. సేవభావాశ్రయమున నుంటచే మానవులకు ఆత్మాధీనత అలవడును. ఇదియు పాశ్చాత్యుల పారతంత్ర్యమును స్వాధీనత నిచ్చును. ఈ పారతంత్ర్యము ప్రాప్తించునప్పుడే సహజమగు అధీనత అత్మ కలవడును. ఇట్టి స్వాధీనత కోలువడి ఇంద్రియములకు వశులగువారు స్వాధీనులు కాజాలరు. ఇంద్రియవశవర్తులు తత్తదిచ్ఛాదీనులు; ఇచ్ఛ బాహ్యజగత్ప్రతిభావమున పరివర్తిత మగుచుండునే కాని పరమార్థమును తలంపదు. కావున విషయులంపటులకు స్వాధీనత శూన్యము. ఇచ్ఛకు స్వాధీనులగువారు స్వేచ్ఛావ్యవహారులు—స్వేచ్ఛాచారమును వీడి ప్రకృతిసిద్ధమగు స్వాధీనపథమున సంచరించువారు మానుషత్వమునొంద సమర్థులు. మన దేశాచారముల ననుసరించుట చేతనే మానుషత్వము మనకు సిద్ధించును. అట్టి పదవికి సాధనభూతమగు ప్రేమ ప్రవృత్తి వికాసము హిందూకుటుంబములందు గలదగునని ఆర్యసాహిత్యమున చక్కగా నిరూపింపబడియెను. (సశేషము)

జాబులు వ్రాయు వక్కాణలు

[జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు]

(గత సంచికానుబంధము)

కోమట్ల వక్కాణ

స్వస్తి సమస్తభువననిర్మాణకారణ సరస్వతీనాథ విశ్వంభర పురందర వైశ్వానర శమనయాతుధాన మకరవాహన నరవాహాష్ట దిక్పాలక ప్రమథ గణవందిత సమస్త మునినికర పూజాంఘ్రి సరోరుహుండును, హేరంబ జనక శిఖివాహన భైరవ వీరవినోదాభిరామ విరామ నిశాచరేంద్ర గజచర్మ పరిధానుండైన శ్రీమహాదేవునికి ప్రియసఖుండైన వైనతేయారూఢ పరమ భాగవతస్తోత్ర పాత్రుండును, పుణ్య జన సముదయ మదాపహారుండును, అఖిల భువన సంరక్షణోపాయ కాయజ జనకుండును, క్షీర పయోధిజాత వల్లభుండును, విష్ణుదేవుని నాభి సరసిజోద్భవుండును మరాళ గంధర్వుండును, సమస్త మునిపద్మ మిళింద భక్తవత్సలుండైన బ్రహ్మదేవునికి ప్రియతనూజుండయిన విశ్వవసువుకు నిజ కుమారుండును; తపో నిష్ఠాగరిష్ఠుండైన పులస్త్య బ్రహ్మకు పుత్రుండును, అలకాపురాధీశ్వరుండును, హరిగంధర్వ నరవాహన పరమేశ్వర మిత్రుండైన కుబేరుని నిజాసనంబునకు వర్ధిష్ణువులయిన, బ్రహ్మోరుసంభవులున్ను, నీరజోదర భక్తిపారావార గాంభీర్య చాతుర్య ధురీణులున్ను, కృషి వాణిజ్య గోరక్షకులైన, పుటభేదనావర ణాభరణ ధారణులును, జీమూతగంధర్వ సదృశ విభవ ధురంధరులున్ను, శ్రీగురు భాస్కరాచార్యాశీర్వాద లబ్ధైశ్వర్యాష్ట భోగ ధురంధరులును, సకలరాజ బహుమానోద్యోగాభిరామ గుణ నిధానసుజ్ఞాన వివిధోపాయ ధురంధరులున్ను, ప్రతిజ్ఞా పరశురామావతార కారుణ్య రామావతార సంతత దయాస్వాంత సద్గుణవంత బలవంత హనుమంత విశ్వాసపరులున్ను, సప్తసంతానాధీశ్వర షోడశ మహాదాన వినోదులున్ను దేవబ్రాహ్మణ విశ్వాసపరులున్ను, నవరత్న పరీక్షకులైన సరస సంగీత సత్కవి విద్వత్సభానందకర వశీకర శుభకర సకలజనాధార సామర్థ్యులున్ను, కలియుగ నిర్జర ద్రుమ దీనార్థి చింతామణులున్ను, వినయ వశీకరులున్ను, దిగంతవిశ్రాంత కీర్తిప్రభావ సంపన్నులున్ను, కార్తస్వరాచల సదృశధీరులున్ను, పరమ భాగవత స్తోత్ర నిరంతర సుకరనివాసంబైన శ్రీమదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులయిన శ్రీమదహోబిల నృసింహస్వామి పాదారవింద మకరంద పానామృత సేవకులయిన యజనాధ్యయన దాన కర్మత్రయీ పాత్రులున్ను, కృషివాణిజ్య గోరక్షణ వృద్ధి జీవనక్రియా గరిష్ఠులున్ను, వల్మీక ధర్మనిలయులున్ను, పెనుగొండపుర

వరాధీశ్వరు అష్టాదశ పట్టణ ప్రకార ప్రాం ధవ్యులున్ను, లవణేక్షు సురసర్పి దధిక్షీర శుద్ధోదకంబు లనియెడి సప్తసముద్రమధ్య జంబూప్లక్ష కుశ క్రౌంచ శాక శాల్మలి పుష్కర సప్తద్వీప పరిచారక ప్రవర్తకులున్ను, నానావస్తుపరీక్షా ప్రవీణులున్ను, అష్టాదశ పురాణేతిహాస నీతి శాస్త్రజ్ఞాన ధురంధరులున్ను, భారతభాగవత రామాయణ పుణ్యకథాశ్రవణకుతూహలులున్ను, సమస్తపరిమళ ద్రవ్య లేపనులున్ను, చీని చీనాంబరఅశ్వగజ సమస్తవస్తు విక్రయక్రయనిపుణులున్ను సత్యభాషా హరిశ్చంద్రులున్ను...చల్లదనముచంద్రునియంతకలవారున్ను విభీషణునియంతబుద్ధికల వారలున్ను, స్వకార్యనిర్వాహకులయినగునువిశ్వాస పరులయి కన్యకాదేవీవరప్రసాద లబ్ధ ధనకనక వస్తువాహన సంపన్నులయిన మహామేరు సమాన ధైర్యులయిన అవుకురాయసింహా విధగుణ బిరుదాంకితులయిన మునిమడుగు పేటస్థలం శ్రీనగరేశ్వర జనార్దన ముఖ మండప మధ్యాసనస్థితాశేష నూటయిబ్బం డ్ర నగరమువారికి......వినయార్థములు

పతివ్రత

[దొంతరాజు వెంకట్రామయ్యగారు]

మ॥ ఇనుఁడస్తంగతుఁడైన నిర్దయతఁ దన్
హింసించు దోషాకరుం
డని భృంగీరవ కైతవంబున నితాం
తాక్రోశమున్ జేయుచున్
వనటం బొందెడు పద్మినీహృదయమునం
తాపాగ్ని ధూమంబు నా
ఘన సంఘంబుల బోలి క్రమ్మె దిశలన్
గాఢాంధకారచ్ఛటల్.

మ॥ అల పెంజీఁకటిలోన నొంటిగ స్వకీ
యావాసమ్మున్ బాసి యా
జలజాతాక్షి ప్రభుత్వ శాసన తిర
స్కారంబుఁ గావించి వి
హ్వలచిత్తంబున వీధులన్ గడచి వ
త్యన్వేషణోద్యోగమై
జలియన్ వాలకుఁ బోయిపోయి తుదకా
స్థానంబు వీక్షింపఁగన్.

సీ. జ్వలన శిలాఘాతముల పరంపరలచే
దళితాఖిలాంగులై పొలియువారు
దారిత తనురక్త ధారాస్రవంబున
దాహపీడితులౌచు దలకువారు
పైఁబడ్డ శవగాత్ర భారఘూర్ణతచే
నలిగి యార్తరవం బొనర్చువారు
దారుణ మరణవేదనల కోర్వఁగ లేక
తల్లడ మొంది మూర్ఛిల్లువారు
నగుచుఁ బడియుండి రచట శవాబ్ధికరణి
వాహినీపతియాజ్ఞాను వర్తనమున
క్రూర "ఘూర్ఖపటాలంబు" కూల్చినట్టి
నాఁటి పాంచాలదేశ జనంబువారు

ఉ॥ మానససీమ భీతివొడ
మన్ నలి నాథుని సంస్మరించి య
మ్మానవతీ విభూషణ స
మంచిత ధైర్యమెలర్ప సర్వమున్

బీమగు పెంటనైన పృథి
వీతలమున్ గలయంగఁ జూచి తాఁ
గానఁగ లేక పోయె నిజ
కాంతునిఁ దక్షిణ సాగరంబునన్

సీ॥ దైవయోగంబునఁ దిరఁదళ్ళమయుమందు
వ్యోమపథమున నొక్క విద్యుల్లతాంగి
నీల నీరద పటలంబు నిర్గమించి
ధరణికి రణాద్భుతుల మించి మెరసినంత.

చ॥ సరసిజనేత్ర కన్గొనియె
సన్నిహితస్థలమందు శోణితాం
బరముల వాని మ్లానముఖ
పద్మము వాని నిమీలితాక్షునిన్
బారిపోరి వేడి యూర్పులను
బుచ్చెడు వాని ధరిత్రిపైని సొం
పటిపడి యున్న వాని విగ
తాఖిలతేజునిఁ బ్రాణనాథునిన్

ఉ॥ కన్నుల శోకబాష్పములు
గ్రమ్ముకొనన్ పతి మస్తకంబు నా
యన్నులటున్న మెల్లన ని
జాంకతలంబునఁ జేర్చి "నాథ! ఆ
పన్నశరణ్యుఁడైన భగ
వంతుని యక్కటికంబు కల్గినన్
గిన్నులఁ జూచు భాగ్య మయినన్
లభియించె" నటంచు నేడ్చుచున్

చ॥ తనువునఁ గారు శోణితపు
ధారల నల్లన నద్దియద్ది నా
థుని ముఖపద్మమున్ జెరగు
తోడను వీచుచు నుంతవాయు సే
చనమున కర్తకృత్యములు
సల్పుచు నున్నెడ నింద్రసింగు లో
చనముల విప్పి కన్గొనియె
సన్నిధి నున్న నిజాంగనామణిన్.

మ॥ తన కీలాంటియవస్థ కగ్గెననునం
తాపంబునన్ బాష్పముల్
చనుఁడై నోట వచింపఁజాలక పిపా
సాపీడితుం డల్లు డో
చిన నట్లుంగి నెరింగి ధాత్రిపయిఁ
దక్షిణ్గాంగమున్ జుట్టి యం
గనప్రాంతంబునఁ దోయమున్ వెదకుసం
కల్పంబునన్ లేవఁ గన్

ఉ॥ ఆపనయంబునన్ భటులు
యందొకఁడచ్చోటుఁజేరి యుగ్రుఁడై
"ఓసి! భయంబు లేకటుల
నెంటిఁ జరింపెద వేల? సైన్య రా
ట్ప్రాణసమూల్ గణింపవె ని
శాచిని!" యంచుఁ జేమి సెప్ప నా
భాసురగాత్రి కంఠముఁ గృ
పాణమునన్ బొడిచెన్ దురాత్ముఁడై

మ॥ రమణీ శీర్షము నాళవర్గ గళ
రక్తప్రవాహంబు ప
క్త్రిమునన్ గారిన నింద్రసింగు పలుం
బ్రాంతిన్ వెసన్ గ్రోలి జీ
వములన్ బాసె; లతాంగి నాలుగు దిగన్
నాపోవుచున్ భర్త గా
త్రముపై వ్రాలి తదీయ దివ్య పదవిన్
బ్రాపించె శీఘ్రంబుగన్

మ॥ పతియే దైవమటంచుఁ గొల్చిమనుచున్
బత్యర్థమై పేర్మి స్త్రీ
యతను ప్రాణసమర్పణం బయిన సే
యన్ జాలి దీవ్యత్సుకీ
ర్తుల సంభావ్య పతివ్రతా విభవ వి
స్ఫూర్తిన్ విరాజిల్లు భా
రతనారీ నికరంబు నూనె త్రిజగ
త్ప్రఖ్యాతి పాత్రంబుగన్

భారతి

(వేంకటవీరరాజకవులు)

(గత సంచికానుబంధము)

అనోడఁ జే భారతి "హా! మనోహరా!" యని మూర్ఛిల్లెను. పిదప చెలికత్తె శైత్యోపచారములచేఁ దెప్పిరిల్లి "ఆహా! దైవమా! నాపతి నేనా యురిదీసెదరు! అయ్యయ్యో! రేపేనా? ఎంతకష్టమెంతకష్టము!" అని యున్మాదినివలె వాపోవఁదొడఁగెను.

అట్టి సమయమున "అమ్మా" యని యామె కుమారుఁడు చెంతకు వచ్చెను. కుమారుని గాంచి యామె "హా! కుమారా! రేపటి దినమున మీనాన్నగారి నురిదీసెదరఁట!" యని పెద్దపెట్టున రోదనము సేయసాగెను. ఆపాపఁడు "అమ్మా! అమ్మా! నాన్నగారి నేలా యురిదీసెదర"ని గోలుపెట్టెను. అదివిని యాచెలికత్తె మిక్కిలి దుఃఖించి కాదు నాయనా కాదని యోదార్చెను.

ఇంతలో సుందరమ్మ కోపముతోఁ బ్రవేశించి "ఏమే? దరిద్రురాలా! సర్వకాల సర్వావస్థలందును విలాపమేనా? అందుకే మనదశ యీలాగున్నది. ఇఁకచాలును. కట్టిపెట్టుము" ని గద్దించెను. భారతి పొంగి పొరలి వచ్చుచున్న దుఃఖము నాపుకొని "అత్తయ్యగారూ! మీ కుమారుని రేపటి దినమున యురిదీసెదరఁట! ఎట్టి యాపద ఘటిల్లెనో చూచితిరా!" యన సుందరమ్మ "ఏమీ! ఉరిదీసెదరన వారిదా తప్పు! తిని యుండలేక కండకావరమునఁ బాదెమేలు పైఁ జేసె"ని పల్కి ముసిముసినవ్వులనవ్వుకొనుచు లోనికేఁగెను. అంత భారతి చెలికత్తెతో "ఏమే! పంచెనుఁట! ఏమది?" యని ప్రశ్నింపయామె యావద్వృత్తాంతముఁ జెప్పెను.

అదివిని భారతి "ఆహా! పురుషులెంత మాయావులు! (దివాను నుద్దేశించి) ఓరీ! నాబహిఃప్రాణము గాంచిన నీకు సంతసము కాబోలు! కానిమ్ము. నేనే నిరంతర పతిపాద సేవాసక్త చిత్తనై యున్నచో నాభర్త నాపరాత్పరుఁడు రక్షింపకుండునే?" యని మనంబు దిట్టపరచుకొనెను.

౬

నాలుగు గంటలకు బ్రహ్మాజీరావు నురిదీసెదరనువార్త పురమంతయు వ్యాపించె. అప్పుడే మూఁడుగంటలు గావచ్చెను.

ప్రజలెల్లరు గుంపులుగుంపులుగా వధ్యస్థానమునకు బోవుచుండిరి. ఉరిదీయుటకు సర్వసన్నాహములు జరుగుచుండెను. వేళ సమీపించెను. కాని రాజాగమనము కాన్పింపదయ్యె. ఇంతలో దివాను ప్రేరణచే నేగిన భృత్యుఁడేతెంచి సంతోషకలితుఁడై ప్రతీక్షించుచున్న దివానును జేరి "మహాప్రభూ! రాజుగా రొక వేశ్య గానవిద్యాప్రభావము నాలించుచుండిరి. మిమ్మెల్లర రమ్మని యాజ్ఞయొసఁద" ని పల్కనచ్చోఁ గల ప్రజలెల్లరు దివానుసహితులై యేఁగిరి. వారితో బ్రహ్మాజీనిగూడ గొని

కొని పోయిరి. ఎల్లరును వినుటకుఁ దగిన స్థలము నేర్పరచిరి.

అంత నా వేశ్య విపంచి మీటుచు నాలాపింప నారంభించెను. క్రమక్రమముగా నామె గానము మనోహరమయ్యె. ఆమె యనవద్యహృద్య గానవిద్యాప్రభావంబున నెల్లరు నానందభరితులైరి. ఆ గణిక గానామృత రసపాన పరవశుఁడైన యాభూపతి యామెతో "చంద్రముఖీ! నీ గానవిద్యాప్రభావముఁ జూచి నీకుఁ గల కోరిక నెద్దియో దెల్పుమ" నియెను. ఆమె "మహాప్రభూ! ఈమధ్య మీ దివాను నాయొద్దకువచ్చి నాతో గొంతకాలము విలాసముగానుండి ఐదువందల రూప్యము లిత్తునని వాక్రుచ్చి నన్ను మోసపుచ్చి వచ్చెను. కావున నాతనిచే నామొత్త మిప్పింపఁ గోరెద!" నని వినయముగా ననెను.

అందులకా ధరణీధవుఁడు సత్యమును దెల్పుమని దివానుని ప్రశ్నింప నాతఁడేమియు నెఱుఁగ నని బదులుచెప్పెను. అతని మోసమున కెల్లరు నిందింపసాగిరి. చంద్రముఖి లేచి "మహారాజా! మీదివాను నన్నెఱుఁగ నని తమ సమక్షమునఁ బ్రమాణము చేసినచో నాధనము వద్దెలెదన" నెను. వెంటనే దివాను రామాయణముఁ దెప్పించి నెత్తిపై నిడుకొని "మహాప్రభూ! సభాస్థులులారా! నేనెన్నఁడును నీమెను గూడలేదు సరిగదా చూడనులేను. పరాత్పరుని సాక్షిగాఁ దెల్పుచున్నా" నని వచించినతోడనే నావేశ్యాలలామ మేలిముసుగు వేసికొని రాజున కభిముఖయై "దేవా! ఈతఁడు నన్ను గూడలేదని మీతోఁ దెల్పినాఁడుకదా! అదియే ముమ్మాటికిని సత్యము! సత్యము!! సత్యము!!! నేనా బ్రహ్మాజీరావు భార్యను. భారతి యను దానను. నాభర్తపై గల యసూయచే మావంశము నిర్మూలమొనర్పఁదలఁచి, యింతటిఘోరసాహసమునకీ పాపాత్ముఁ డొడిగట్టె" నని దెల్ప సభాసదులెల్లరు సంతోషకందళిత హృదయారవిందులై తమ సంతసమును కరతాళములమూలమునఁ దెలియఁ బరచుచు నాపతివ్రతాశిరోమణి యగు భారతిని వేవిధంబుల కొనియాడిరి.

వెంటనే యేమూలనో కూర్చొని యున్న బ్రహ్మాజీరావు చటాలున లేచి జనసంఘమును దొలఁగించుకొని రాజసమ్ముఖమున నిలువఁబడి యున్న భారతియొద్దకుఁ బరుగిడి పోయి యామెను కౌఁగిలించుకొని "హా! భారతీ! నీవే నా ప్రాణములను రక్షించితివ" ని యానంద బాష్పముల రాల్చెను.

రాజామె బుద్ధికుశలత కద్భుతపడి బ్రహ్మాజీరావునకు సహస్రరూప్యము లొసఁగి "యురికొయ్య ఊరకనే బోఁగూడద" ని దలఁచి దివాను నురితీయ నాజ్ఞాపించెను.

పాఠక మహాశయులార! ఈ కపట నాటకమునకు కారణభూతులెవ్వరు? దివాను ప్రియురాలగు సుందరమ్మయే?

వారు శలవు యిచ్చినది—

కుంఫిణీవారి జమాబందీకి వఖరూ పాయీ లేకుండా వున్నది. యిప్పుడు జీతాలు దొర్కవు. మేము కిమిడి వచ్చిన వెన్క బరవజా చేయించి ధాన్యం కొల్పిస్తాను. అని శలవుయిచ్చేవర్కు యీ శిఫాయీలు కల్కటరు యిస్టాటుదోరతో ఫిరియాదు చేసుకునేవరకు అతను అన్నమాటలు—

యిప్పుడున్న వీరు గజపతిదేవు వద్దికిపోయి మాజీతాలు యావత్తు లెఖ్ఖ చూచి యిప్పించి మరి లేవవలశినదని అటకాయించమని శెలవుయిచ్చిరి. గన్క శిబ్బందీవారు కల్కటరుమాటలు హామీచేస్కుని మరునాడు గజపతిదేవువద్దికివచ్చి సదరహి ప్రాశిస్ప్రకారం అట్కాయించేవరకు అతనికి కోపంవచ్చి నాదగ్గిర నౌకరీచేసినవారికి కుంఫిణీ ఆసరా యేమివున్నది. వాండ్లను ఖూనీచేయించినాము. అమీందట యిస్టాటు ధోరవారికి కోపంవచ్చి యితణ్ని ఘట్టిగా పట్టి ఖయిదుచేయించవలెనని నిశ్చయించి యితను జాగ్రతతోవున్నాడు గన్క సమయావలోకన చేస్తూ వఖనాటిదినం చంద్రగ్రహణం వచ్చేవర్కు గజపతిదేవు జాగ్రత తప్పి నాగావళి అనే నదికి స్నానానికి వచ్చినాడు. ఆజాడలు కుంఫిణీవారు తీశి తమ శిఫాయీలకు యట్రకుమతాలు తీయించి సంభావనలకు పొయ్యే బ్రాహ్మణులవలె పోయి దానాలు యిందుమని చేతులు పట్టుకున్నట్టుగా పట్టుకొన్నారి శెలవు యిచ్చిరి గన్క ఆప్రకారంగానే పోయి వీరు ముగ్గురు అన్నదమ్ములను పట్టుకున్నారు. వీరు ముగ్గురి అన్నతమ్ములలోను స్వజాతి భార్యాకొమాళ్లు గజపతిదేవు దుగరాజున్ను బోగందానికొమారుడు జగన్నాథదేవు వీరికి మాతృభేదం వీరిని ముగ్గురిని తీస్కునివచ్చి ఖయిదుచేయించి మరికొన్ని దినములకు బందరుకోటలోకి తీసుకువచ్చి వుంచినారు. తదనంతరం జగంన్నాధదేవు పరారిఅయి కొండలుపట్టి ఫితూరీచేశేవరకు బందరునుంచి కుంఫిణీవారు గజపతిదేవు కొమారుణ్ని దుగరాజును ఫితూరీ అణచే నిమిత్యం కిమిడెకు తీసుకువచ్చేవరకు కొంత అణిగి అణగినట్టు వుండగా గజపతిదేవు పరలోకానికి వెళ్లినాడు. యీరాజుకు నలుభై అయిదుగురు భార్యలు. అందులో పట్టపుదేవులు నల్గురు. యితనికొమారుడు గజపతిపురుషోత్తమదేవు యిప్పుడు రాజ్యం దుగరాజుకు యిస్తారని చెప్పుతూవున్నారు. జగన్నాధదేవు అనేకదినములు కుంఫిణీవారిని అవసరపట్టుం చేసుకుంటూ విశాఖపట్నంలో వుండి యక్కడికి క్రియలేకపోయె గన్కనున్న మీదిమిక్కిలి సవితి అన్నల్కు దేఖలు లేకపోవడం వచ్చె గన్కనున్న యిఖ వీరిని యంనిదినములు అనుసరించుకుని వున్నా యింతకుమిక్కిలి బాగు చెయ్యరు. బహుశా కుంఫిణీవారికి అక్క

తనువచ్చిన గజపతిదేవును యేమాత్రం ముందరిక్కి తెచ్చినారు. యిక కుంఫిణీ వారు భాగుచేస్తారున్ను మనం భాగుపడ తాముున్ను అన్నమాటలు కలలోను లేవు. శరీరం వున్నంతసేపు అడువులపట్టుపడి వుండడం బహు వుత్తమకార్యం అని కుంఫిణీ వారి మాటల్కు సంమత చావుకయినా వప్పుకుని అడివిమీద వున్నారు. యీ దేశంలో నాల్గుంతుల రూపాయీల వగి యంతమున్ను దస్తు వస్తుంది గాని బహు అడివిరాజ్యం, యీరాజ్యంలో నాగ్లేశి ఆమడలకు మాటలు చెప్పడం యిన్ని రూపాయలున్ను స్థళజ్ఞులకే దస్తు కావలె గాని మరివకరికి దస్తురాదు. కుంఫిణీవారికి యిచ్చే జమాబందీ యాభై వేల రూపాయీలు। వకవేళ దేశం అంతా అమానీ చేశినా వారికి అయిసంతదస్తు రాదు గన్కు కుంఫిణీవారు దుగరాజుకు రాజ్యం యిచ్చి వారిచాతను వనిపుచ్చుకుంట్టూ వున్నారు. ధర్మం విచారిస్తే రాజకొమారుడు గజపతి పురుషోత్తమదేవువారికి యియ్యవలశినది. అథవా అతను బాల్యుడు గనుక దుగరాజుకు యిచ్చినా ఆజ్ఞలుమాత్రం యితనిపేర చెల్లించి వుద్యోగం ఆతను చేసుకోవడం ధర్మం. యీపనులు యేదీ మానివేశి యీచిన్నవాండ్ని అనాథను చేశి కుంఫిణీ బలంచాత దుగరాజు దేశం చేసికుంటూ వున్నాడు—

రిమార్కు:

యిక కోటవయినం—వట్టాం వయివంన్న —

పూరిదగ్గిర కోట! పూరు కోట చుట్టూ కొండలు పూరికి తూర్పువైపు రెండుకోసులు యేరు దక్షిణం వయిపు కూడా యేరు తిరుగుతుంది. యీ కిమిడి మహేంద్రగిరి పర్వతానకు యేడు ఆమడ వుంట్టుంది! యిదిగాక అక్కడ కొండ మీదను దిగువనుకూడా శివాలయమున్ను తీర్థమున్ను వున్నది. యీ పర్వతందగ్గిర పూర్వాం ధర్మరాజులవారు అనేకదినములు నివాసం చేశినాడట. కొండమీద మూడు ఆమడ పర్యంతమున్ను వెళ్లవచ్చును గాని రాళ్లు! అక్కడ వుండడాన్కి అనుకూలం కాదు. బహు దేవతాభూమి. ఢిల్లీదగ్గర యమునానదికి బదులు యిక్కడ మహేంద్రతనయా అన్న నది పుట్టింది. యెందు చేతనంటే—

ధర్మరాజులవారు యక్కడవున్నా నదిజలం వుంటేనేగాని లేకుంటే యిష్టం లేదు. గన్కు ఆ యమునానదికి బదులు యిక్కడ యీనది పుట్టినది. యీనది యిక్కడ పుట్టి రాయిఘడదగ్గిర పోయి దుర్గంచుట్టూ మూడువయిపులా నర చుట్టింది. ఆ దుర్గాన్ని వక అరవయిపు తూర్పుగా తోవ. అక్కడనుంచి అనేక గ్రామాలు పండిస్తూ కళింగపట్నందగ్గిర సంగమం అయింది. యీనది జలంపారి

సంత లెక్కను పంటల ప్రిద్ధిన్ని పశువుల వృద్ధిన్ని విస్తారం—

యీ మహేంద్రగిరి పర్వతంమీదను పరసవేది వున్నది. యిప్పుడు దాని మాహాత్మ్యం అగపడకుండా చేశినారు. అక్కడి సవరవాండ్లు యిందుచాతనంటే-- వక బ్రాహ్మడు దగాచేశినాడు యీసద్ధక్రియ యీ స్తళంలో వార్కి ఫలించడం లేదు. అధవా వీరు ఆశపడి అంగులో వక చింనం మెత్తు యెత్తుకున్నంతల్లో వీరికి యేదిఅయినా అపాయం వచ్చేది గనుక అందుకు ఆశించేవారు యెవర్కి అయినా చెప్పనవారికి యిదేవరసగదా తీసి త్రిసేత్రుడికయినా చెప్పకుండా వుండేటప్పటిక్కి కిందట వక బ్రాహ్మడుపోయి సవరవాండ్ల చిన్నదానితో స్నేహంచేశి దాన్కి మనసు వచ్చినట్టునడుచుకునినాడు పరసవేదిఅగపర్చవలెనని బతిమాలుకుంటే స్నేహంగనుక మొహమాటంచాతను మంచిదని మొఖాన్ని గుడ్డకట్టి తీస్కుపోతాను. త్రోవ అగపర్చనన్నది. యిందుకు యితను మంచిదని వొప్పుకుని కశిందగింజలు కొళ్ళోకట్టుకుని పోయినాడు అప్పుడు ముఖాన్కి గుడ్డకట్టి తీసుకుపోయ్యే ముందు త్రోవ కడాకుగింజలు రాలుస్తూ పోయినాడు— యిద్దరూపోయి గుడ్డతీశి వసుపువుండచేశి పరసవేదిలో వేశేవర్కు మీద్కిపొంగి వచ్చి మరినిమషాన్కి లోపలికి పోయినది. యీ క్రమం యీవిప్పుడు గ్రహించెను. అంతట ఆసవరది యితనికండ్లకు తిర్గీ గుడ్డకట్టి యధాస్తానానకు తీర్కువచ్చినారి నెలదినములకు పరంకురిశి యీ కశిందగింజలు మొలిచినవి గనుక యీ చిన్నది ప్రసవమయ్యే సమయం జూచి యితను త్రోవకడాకు రాలుస్తూ పోతే చాలుగా మొలిచిన చెట్ల చూస్తూపోయి పరసవేదిలో యింత పసపువేశి పొంగిరాగానే వెనకువసిలో తీశి పట్టుకుని తినగా వచ్చి ఆచిన్నదాన్ని నెమరించి తనచాత నాల్గుఅయిదు దినములక్కు భత్యం వుండ చూచ్చుని పారిపోయినాడు. తదనంతరం ఆచిన్నది గ్రహించి తనవాండ్లతో చెప్పేవరకు వాండ్లు అంతట జాడలుకట్టి విచారించేవరకు చాలాదూరం పోయినందున దొర్కలేదు. యింతట యితను కొండపల్లిదగ్గిర వకగ్రామోక్కివచ్చి యితను యెవరిని నంమ్మక వక సూద్రునియింట్లో మూరన తగిలించి తనసామాను అక్కడవుంచుకొని భోజనంచేస్తుని వస్తానని పోయినంతల్లో ఆయింటివాండ్లు యేమో పనివుండి వస్తూవుండగా వాండ్ల తల దగిలి ఆకింద యినవకుట్టీలు వుండగా అందుమీద పడేటప్పటికి బంగారమయ్యినది. యీసూద్రుం ఆసూద్రుడు గ్రహించి యింట్లోవున్న యినుము యావత్తు తెచ్చి పరసవేది చల్లించేవర్కు అంతా సువర్ణం ఆయు గనుక యిది మహా శుభక్రియగదా అని మాదించి దాని బంగారు యావత్తు భావిలో వేశి యింట్ల

దహనంచేస్తూన్నాడు. అంతట ఆబ్రాహ్మణుడు వచ్చివచ్చి గృహాలు కాలుతూవుంటే శూద్రుడు నాయిళ్లుపోయినని దుఃఖపడుతూవుండగా యీవిప్రుడు తనకు మిత్రద్రోహం తగిలిందని ఆయిండ్లలోకూడా దహనం అయినాడు—తదనంతరం ఆరెడ్డి యిందువల్ల అనేక ధనంచేస్తుని చాలా శిబ్బందీ కూర్చుకుని దినదినప్రవర్ధమానులై అతను అతనికొడుకులు ౭౨ (72) దుర్గాలు కట్టించి నూరుసంవత్సరములు రాజ్యం చేశినారు—

యీదేశంలో ఫలజాతులు—కమలాఫలాలు। యీడిపండ్లు। మామిడిపండ్లు। పనసపండ్లు। అరటిపండ్లు। దబ్బ। నిమ్మ। గజనిమ్మ। కిత్తరి। నారదబ్బ। పుల్లదబ్బ-దీనిజాతి పూరగాయ చేదుగావుంటుంది. అవుమధాల్కు సఫా అక్కరకుతుస్తుంది. యిత్యాది ఫలవృక్షజాతులు కలవు—చేదిపొట్లకాయ। అడివికంద।ఆకాగరకాయ యిటువంటి కూరగాయలు. యివింగ్లానువారి। అడికోళ్లు పుడుములు అడివికందులు యిత్యాంది మాంసాదులున్ను అనేకం కలవు. ఆదేశస్తులు అంతా మత్స్యాలు భక్షించేవారు. బ్రాహ్మలు సమేతున్ను మాంసం పుచ్చుకుంటారు. అక్కడి బ్రాహ్మలు నదీతీరంయందు స్నానంచేశి జపంచేసుకుంటూ బహు తపోనిష్టతోటి దేవావనాలు చిత్రాసనాలు వేస్తుని జపంచేస్తూవుండి మత్స్యంగన్ను నీళ్లలోనుంచి యివతల తుళ్ళిపడితే చటుక్కున చంపి దర్భాసనంకింద వేసుకుంటారు. తిరుగా తదేకధ్యానంగా వుంటారు. దేశంఅంతా బహు కిరాతభూమి. మనుష్యుల చూస్తే రవంతయినా దయాదాక్షిణ్యాలు లేవు। నిర్దయులు। అక్కడ జనులు నవరవాండ్లు కొండవాండ్లు కోదువాండ్లు యిటువంటి జాతులు। యిందులో పఖజాతి పాండవవంశమనుకుంటారు వాండ్లు। ఆడవాండ్లున్ను బట్టలు కట్టేది లేదు। ఆడవాండ్లు జిల్లెడుచెట్టులాగున పఖచట్టవుంటుంది ఆనారతెమ్పుకుని చీరలాగున నేశి కట్టుకునేది। చెవ్పుల్ను యినపమనయాలు వేస్తుంటారు. మనుష్యులనుచూడ వికారం. అడివిమనుష్యులు అన్నందుకు దాఖలా వీండ్లు మనుష్యులు యేదివేళ నూనెపసపూ రాచుకుంటూ వుంటారు. గన్ను పసుపు రాచుకున్న బట్టలుతోటి చిక్కుకంపుతోటి అవహ్యంవేస్తూ వుంటారు. యీభూములు బహు శీతలస్థలం చలిజ్వరాల్ను పుట్టినయిల్లు—యిక్కడ బంగారు వండ్లువచ్చినట్టు ప్రపంచంలో మరిమెక్కడాన్నున్ను రాదు—పెసలు మినుములు వగైరా। కిరాణారూపాయి ౧కి నూరు నూటయాభై శేర్ల పరియంతరమున్ను అంముతారు. రూపాయీలుమించివుంటే స్థలం కాదు. యీసమస్థానంలో యెవడయినా అర్థవంతుడు పరలోకగతుడైతే వాడికి కొడుకువున్నా గాని సఖం ద్రవ్యం దివాణానికి పుచ్చుకునేది. యిటువంటి అన్యాయం.

నుంటు దక్షిణానమున్న వాగె నైరుతికి గొనెలగుంట పడమటికి వుత్తరదక్షిణాలుగా పారిన చెయ్యవాగు వాయువ్యానకు పొలిమేరకుంట. ఉత్తరానకు పాలికేంద్ర పోతుగడ్డ। ఈశాన్యానకు పిన్నగుంట శిలలు। శ్రీనాథ భట్టును శాసనాచార్య దత్తభాగం పఙ్క్తి॥

స్వదత్తా ద్విగుణం పుణ్యం
పరదత్తానుపాలనం
పరదత్తాపహారేణ
స్వదత్తం నిష్ఫలం భవేత్॥ ౧॥
ఏకైవ భగినీ లోకే
సర్వేషామేవ భూభుజాం
నభోజ్యా నకరగ్రాహ్యా
విప్రదత్తా వసుంధరా॥ ౨॥
విద్యాకర గ్రామం
ధర శ్రీపేము భూపతేః
అవనౌ కాకినో నామ
నిర్మితం ధర్మశాసనం॥

శకం — లేదు

విష్ణువర్ధనమహారాజు

గుంటూరుజిల్లా [illegible] తాలూకా [illegible] లో దొరికిన మండపాక అగ్రహారంలో దొరికిన తామ్ర శాసనం॥

విష్ణువర్ధనమహారాజా స్వస్తి శ్రీమతాం సకలభువన సంస్తూయమాన మానవ్యసగోత్రాణాం హారితీపుత్రాణాం కౌశికీవరప్రసాదలబ్ధరాజ్యానాం మాతృగణపరిపాలితానాం స్వామిమహాసేనపాదానుధ్యాతానాం భగవన్నారాయణప్రసాదసమాసాదిత వరవరాహలాంఛనేక్షణక్షణ వశీకృతారాతిమండలానాం అశ్వమేధావభృథస్నానపవిత్రీకృతవపుషాం చాళుక్యానాం కులమలంకరిష్ణో సత్యాశ్రయవల్లభేంద్ర భ్రాతా [illegible] బభూవ తస్య [illegible] నియాన్ కుబ్జ శ్రీవిష్ణువర్ధనో మహేంద్రః సముద్ధిష్టి తాంధ్రపథ యాక్ దేరాదుదో [illegible] యుజ [illegible] తులబలాత్ సంప్రాప్య ప్రథమం నరపతేగ్ర జేతమాత్మనో [illegible] జితి సమచరితః తస్మిన్ మహారాజ్య [illegible] రాజ్య తస్య [illegible] జయసింహ [illegible] వర్షాణి భువన రక్షత్। [illegible] ఇంద్రరాజ నృపతే సూను శ్రీవిష్ణువర్ధనో రాజ్యే నవ వర్షాణి [illegible] గి రాజతే విజయాదిత్య [illegible] దనాకులం। [illegible] జయసింహ [illegible] స్వర్గారోహ [illegible] రాజ్యం [illegible] శ్రీవిష్ణువర్ధనో నృపతిః అక్కలకస్య జిత [illegible] విజయాదిత్య భట్టారక [illegible]॥ అష్టాదశ వర్షాణి [illegible] విజయాదిత్య [illegible] విష్ణువర్ధన నృపతి [illegible] ద్విజయాదిత్య [illegible] రాజః [illegible] శత [illegible] జయసింహ [illegible] అష్టా [illegible] కాముపాలయ [illegible] కలి విష్ణువర్ధనో [illegible] విజయాదిత్య [illegible]॥ [illegible] నృపతి [illegible] ద్వాదశ వర్షాణి [illegible] మపాలయత్। [illegible] యువరాజ [illegible] సర్వలోకాశ్రయ [illegible] మహారాజాధిరాజ రాజపరమేశ్వర పరమభట్టారక [illegible] సకల జనానాం [illegible]......
......[illegible] కల్ప తరుః। సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజాధిరాజ రాజపరమేశ్వర పరమభట్టారకః। పతిప

బ్రహ్మణ్యో మాతాపితృపాదానుధ్యాతః। అన్వీక్ష
క్యాదినీతి నిపుణః। గుహఇవ ప్రతిహత శక్తిః।
వైనతేయ ఇవవినతానందన జనకః। యుధిష్ఠిర ఇవ
భీమసేనోద్భుత ప్రచండారాతిమండలః। హస్తినపుర
నివాసినో రాష్ట్రకూట ప్రముఖాన్ కుటుంబిన స్స
ర్వాం నిర్దిశ్య సమాజ్ఞాపయతి విదితమస్తువః। కౌండిన్యగోత్రా
య వాజసనేయ సబ్రహ్మచారిణే సత్కర్మణః
పౌత్రాయ విధి కర్మణః పుత్రాయ ప్రగాడి ఈశ్వ
రాభిధానాయ అస్మత్ ఖడ్గగ్రహణాయ నిమిత్తే సోదక
పూర్వం సర్వకరపరిహార మగ్రహారీకృత్య పండపాక
నామగ్రామపశ్చాదిశ గ్రామాధికః। కొప్పనిగ్రామ
ధిక పోతూరి పశ్చిమస్య గ్రామాధికా దక్షిణపా
శ్చాత్యాభిస్సంపదిత్యా ఇదమేతేషామవధయః। పూర్వ
తఃపోతూరి పశ్చిమస్యపూర్వస్యః। అశ్వినసత్రం
నామపత్రం ముగ్గలనిగరుగుళ్ళ ఉత్తరతః కనకరగిన
కాశాత్ పుంమెంగిమాగశి। పురాణసంతానః। నైరు
త్యాంచ స్తవస్తాః పశ్చిమతః పుంమెంగికొప్ప
నిగ్రామధికయోర్మధ్యనిర్ఝరనిపాతయామ్యతః। ఉర్వా
రక్యుత్తరతః మైనవిమావృత్తరతః। పంపానపీఈశానతః।
వైకలూరివాకకీమెమ్మవిమా। అస్యధర్మస్యోపరికేవ
చిద్బాధా కర్తవ్యాయఃకరోతి పంచ మహాపాతక
సంయుక్తో నరకం గమిష్యతి। తథాభగవతా వ్యాసే
నోక్తం। బహుభిర్వసుధాదత్తా రాజభిస్సగరాదిభిః।
యస్యయస్య యదాభూమి। తస్యతస్య తదా ఫలం॥
స్వదత్తాం పరదత్తాం వా। యోహరేత వసుంధరాం।
షష్టివర్ష సహస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః॥
సర్వానేతాన్ భావినః పార్థివేంద్రాన్ భూయోభూ
యో యాచతే రామచంద్రః। సామాన్యోయం ధర్మ
సేతుర్నృపాణాం। కాలేకాలే పాలనీయోభవద్భిః।
మద్వంశజాః పరమహీపతివంశజావా। యేభూమి
పాః సతతముజ్వలధర్మచిత్తాః। మద్ధర్మమేవసతతం పరి
పాలయంతి తేషాంపదుకద్వయంమహంశిరసావహామి॥
అజస్రైరస్యగ్రకెయురాజః। గామేత్రిగాపః సపయః
ప్రవాహః ప్రభూతసస్యస్యఫలాచభూమిః। విప్రా
శ్చ వేదోక్తవిధిప్రవీణా। భూయాసురాకల్పమనూన
సంఖ్యాః। శివమస్తు సర్వజగతాం। పరహితనిరతా
భవంతు భూతగణాః। దోషాః ప్రయాంతు నాశం
సర్వత్ర సుఖీభవతు లోకః॥

శకం—లేఖ

అనవేమారెడ్డి

గుంటూరుజిల్లా యిలాకా తెనాలితాలూకా లోనేకట నం॥ కొల్లూరులోవున్న తామ్రశాసనము॥

శ్రీవాగీశ్వరపరాక్రమనృపస్యాభ్యుదయహేతుః శ్రేష్ఠో విర
మ్యారంభం నితమహాతిలోపరితటే నిర్వ్యాప్తరుచం
గాంధరా
భరామాన్యమ్య కలాలతాం కర్కశా మానుక
జాత్రిశయం
సాహదేవ విజృంభమాణ సకలారంభో మహాం
భోనిధిః॥ ౧॥

లీలామ్యాత జితాం కశ్యారకళాం మాశ్రా
ద్వృధం కిలితా
మాహాత్మ్యం యుగమం నమస్యభుజగా విశ్లేష
యంత్యామిథః
పర్యాత్యాః కుచకుంభపార్శ్వయుగళే సప్రేమ
లోపేక్షణః
కాలక్షేపణ మిందులోచన విశ్లేకాంక్షం శివః
పాతువః॥ ౨॥

తమోహారేణాం తపపుష్పవంతౌ
తాతాసుపూర్వా పరశైలభాజౌ
రథాంకలీలా మివ దర్శయంతౌ
పురాపురారేః పృథివీ రథస్య॥ ౩॥

యస్మాత్కో నిహ చింతరాయ నిగమైర్ధ్యాతంచ
యద్యాగిభి
ర్యా లక్ష్మీకరపల్లవోదరగతంసంవాహనైర్లాలితం
జాతాయత్రిపియ్యంగనదీత్రిజగతిసంతాపనిర్వాపణి
తస్మాదాదిరభూత్పదా న్నృపతిపో వర్ణశ్చ
తుర్థావరః॥ ౪॥

వినిర్మితో విశ్వసృజా ప్రయత్నా
త్సర్వేషు వర్ణేషు పవిత్రభూతః
లోకేషు నిత్యం ప్రథితః ప్రసిద్ధః
సోప్యన్వయోపి క్ష్వ చతుర్థవర్ణ్యః॥ ౫॥

పుణ్యే తత్ర కులే క్రమాస్వమజని ప్రోలయమాధ్వేశ్వరో
యస్యోద్యద్గ్రహసిద్ధ ప్రతాపనిహతా మామాంగతాః ప్రైరిణః
బింబం కేనిచనిర్వ్యతింబ నిధిన్వీ పేమ్యాగూ పేషు చ
నాయా వృక్షే సమాతు కేషు సరితాం పాలేషు
శైలేషు చ॥ ౬॥

సంగ్రామనాక్రమ్య శత్రైర్వ భిన్నా
యస్యారిమూర్ధాయుతలోపా విపేలుః
ఆక్రామతిస్వం ప్రతి రాజరాజా
ప్రతాపవహ్నే స్సవిస్ఫులింగాః॥ ౭॥

యత్కీర్తిగానసముదా ఘనకనుంపతినా
మాలోకితించ ముఖరాగముదంచ మూలం
శ్రోతుం పగీతరచనాం యుగపన్నపస్యా
నాగాధిపోన సహతే నయన శ్రుతిత్వం॥ ౮॥

బంధోః శ్రీవనకొండ్డ సూద్గుణనిదేవాత్మాన్వయాం భాగత
స్తస్యాసీత్సుధియస్త్రయస్సమయితాసా చక్రమే
ణాత్మజాః
సాక్ష్యేరత్నమనాచమాచనృపతి శ్రీవేమపృథ్వీపతిం
దొడ్డక్ష్మాభుజమన్నభూమిరమణం శ్రీవల్లభూవల్లభం
తేషాం సర్వగుణోత్తరః కులపతి శ్రీవేమభూ
మీశ్వరో॥ ౯॥

హేమాద్రిప్రథమానదాననిరతో ధర్మప్రతిష్ఠాగురుః
యస్మిన్ శాసతి పాకశాసననిభే సర్వామహీమండలీం
పుష్పం విక్రతుభోగదాననిరతో భూరిజనా రాజనిజనారాన్
ప్రాదాత్కుండితరంగిణీ ముఖ మఠః కృష్ణాంచ
గోదావరీం॥ ౧౦॥

విప్రేభ్యః కిల వేమభూతలపతిం స్వాగ్రహారాన్
బహూన్
నైకాన్ చిత్రమనన్యరాజ్యసుకృతం విస్మేమదానం భువో
యోనః బ్రాహ్మణజాతిమాత్రసులభోన్యత్రీకృతా వణ్యాతే
స్తంభాన్ కీర్తికృతే స్వజంత్వ కుశలా భూ
మీశ్వరానశ్వరా॥ ౧౧॥

నిస్సామాన్యకృతిర్వినిర్మలమతి శ్రీవేమపృథ్వీశ్వరః
యేన శ్రీగిరిగహ్వరే బలగిరిస్సోపానమార్గాంకితో
విఖ్యాతో రచితో సతోతిసయి కీర్తిస్తంభభాఫలం
సంతతిం॥ ౧౨॥

వేమక్షితీశో నృపమేకసాదం
ఖంజప్రచారం కలికాలదోషాత్
దత్వాగ్రహారం ద్విజదేవతాభ్య
సద్విక్రమస్థం స్థిరతంచ కార॥ ౧౩॥

ధర్మాత్మజో దానగుణైః పృథుశ్చ
త్యాదిర్యమానాని సదా గాంగ రేషు
వితసృణాసు వేమనరేశ్వరస్య
పుణ్యాని దానాని పునాతి సానీ॥ ౧౪

తస్మాచ్చ వేమనృపతే గదసూదితాంద్రే
రాజతో ప్రతాపనగకాంతినిధికుమార
సూర్యేంద్రతుల్యమనసానవకోతభూప
శ్రీయుంన వేమనృపతిజనకరకుసాలః॥ ౧౫॥

జిత్వా శ్రీయనవోత భూతలపతిస్వారానగాత్మన్ బలా
న్నాకృష్టానటచెనీతః ద్యుపమవల్యాగోత మీశ్రోతిసః
ఆవింధ్యాదితియుక్త వీంద్ర వచనం తిసా్యపదానస్తుత్యా
ప్రత్యబ్దం ప్రతిపక్ష దేశజయిన స్తత్త్వార్వ పశ్చా
యాతి॥ ౧౬॥

వీర శ్రీయనవోత భూతలపతే గండభేరుండ శిరస్సై
కృత్యూణాం హృదయేషు సంగరముఖే భిన్నేషు
పూర్వం రసం
యద్వీరం నిరశాసయ ద్విజవరసో షేగాత్కుతో
హ్యాగతో
యుక్తం ప్రాక్తనమంబు నిగ్గమ యాతి ప్రత్యగ్రమ
త్యూర్జితం॥ ౧౭॥

యస్యారిన్ కులిశధ్వనిన్ కలయతో ధాటీషు భేరీధ్వనిం
నామానధృత యజనా పస్యజవతా స్వం గ్రామగాండీవినః
సంగ్రామాపపదానితా ధవతాం దక్షా కృతేసర్వదా
వణ్యాణం తామితి బోధయంత్యధిపతిం ధీయంత్రి
తో మంత్రిణః యద్ధాటీషు విరోధిరాజ॥

ఇక్కడిశాసనములో మూడుపల్లెలు అయి
నవి. నాలుగోపలక పోయినది. గన్క వ్రాయలేదు.

అయిదోపలక లగాయతు—

ముక్తిభట్టు॥ ఇలపాటి కేశవార్య॥ కూకట్లపల్లి అనంతభట్టు॥ బెజవాడ భాస్కరార్య॥ ద్విభాగిన॥ సూరపు పోలనార్య॥ యీ అప్పయార్య॥ యీ దేవయార్య॥ గాజులపాటి సర్వయార్య॥ ఏకపాదభట్టు॥ చెంపత్రి అప్పయార్య॥ అడినిగడ్డ భీమయార్య॥ కుమ్మంగూరి పెద్దనార్య॥ ఈ సోమయార్య॥ కేసులగడ్డ గంగనార్య॥ కృందుతిన పోతిభట్టు॥ అర్ధభాగి అనుమ పెరుమాండిభట్టు॥ గవచలన తల్లయార్య॥ చేంబ్రోలి కేశవార్య॥ అర్ధభాగి కేసులగడ్డ ఆదిత్యార్య॥ అర్ధభాగి పుల్లెలనామయార్య॥ ఏతే కౌండిన్యగోత్రా॥ వాదసోమయాజి ద్విభాగిన॥ అలినిగడ్డ కేశవభట్టు॥ తేమాగస్త్య గోత్రా॥ అనందుల పెద్దిభట్టు॥ ప్రోలె పెద్దిమంచనార్య॥ మట్టె మూరిభట్టు॥ సపాదభాగి॥ వంగిగడ్డ శ్రీరామయార్య॥ కారుచేల సూరయార్య॥ సార్ధభాగి తాడిపల్లి భీమయార్య॥ వంగిపేటి పెద్దనార్య॥ చావలి సింగయభట్టు॥ కొంపూరి సూరయార్య॥ ఈ గాసయార్య॥ పిల్లలమర్రి తల్లయార్య॥ ములుకుట్ల పిన్నయార్య॥ జొన్నకామ దేవరార్య॥ వేమూరి వల్లభార్య॥ ధూళిపాళ మారయార్య॥ అను భూమారయార్య॥ చెంబ్రోలి వరహరిదేవ॥ అర్ధభాగి పొన్నయార్య॥ యర్రగుంటల గంగరార్య॥ వొపిలి దేవరార్య॥ క్రొత్తపల్లి అల్లరార్య॥ కేశభట్ల మల్లయార్య॥ మాకేటి అప్పయార్య॥ యీ మంచనార్య॥ అర్ధభాగి॥ మాకేటి పెద్దనార్య॥ అర్ధభాగి లక్ష్మణార్య॥ దేవిభట్టు॥ ద్విభాగి॥ కొప్పూరి దేవయార్య॥ వొడ్డెదేశ సూరయార్య॥ చావలి పోతయార్య॥ అర్ధభాగి॥ మత్తెనపల్లి కూచనార్య॥ ఏతే హారితగోత్రా॥ దూర్వాసుల అప్పయార్య॥ యీ కూచనార్య॥ ద్విభాగి॥ దూర్వాసుల పెద్దనార్య॥ యీ పురుషోత్తమార్య॥ యీ పెద్దనార్య॥ ద్విభాగి॥ వుప్పలపాటి దేవరభట్టు॥ స్తోత్రపన్నాల దేవరార్య॥ క్రొవనారాయణభట్టు॥ యీ ధానయార్య॥ నడదూరి అప్పయార్య॥ కంచల కృష్ణరార్య॥ పాపనపోతమ్మ॥ తుమ్మలపల్లి కామయార్య॥ ద్విభాగి రంగయార్య॥ అర్ధభాగి సోమయాజుల మల్లయార్య॥ యీ సింగరార్య॥ త్రిభాగి లింగముగుంట భైరవార్య॥ ఏతే గౌతమగోత్రా॥ రావయార్య॥ తాడేపల్లి పోతయార్య॥ యీ శ్రీరామయార్య॥ అర్ధభాగి॥ సాలస అప్పయార్య॥ పెనుబాక పెద్దనార్య॥ అల్లాడ సింగనార్య॥ సాలస తల్లయార్య॥ కొప్పూరి అప్పయార్య॥ సోమాక మంచనార్య॥ బరుగు జాతయార్య॥ యీ మల్లయార్య॥ బెజవాడ సోమయార్య॥ యీ మంచనార్య॥ పెనుగొండ మంచనార్య॥ ద్విభాగి పెద్దపూడి అప్పయార్య॥ సోమయాభట్టు॥ పెదవ అప్పయార్య॥ ఏతే ఆత్రేయగోత్రా॥ ధర్మాసనం సోమయాభట్టు॥ ద్విభాగి॥ ఏతే ఆత్రేయగోత్రా॥ భాస్కరపల్లి సింగయ పోతమ్మ॥ ములుకుట్ల అన్నయార్య॥ యీ సర్వయార్య॥ మల్లాది నారాయణార్య॥ పద్మాద్రి కారు మల్లుభట్టు॥ అమరవల్లభార్య॥ కుమ్మంగూరి వల్లభశిష్య॥ యర్రమార్య॥ రామరాజు॥ సార్ధభాగి॥ కేసిరాజు॥ మల్లారి కేశవార్య॥ కోలచలమ పెద్దిభట్టు॥ తాత గంగాధరభట్టు॥ వసపు జితిమంచనార్య॥ ఏతే కాశ్యపగోత్రా॥ శ్రీపాద కూచనార్య॥ ద్విభాగి మల్లాది అన్నయార్య॥ ద్విభాగిన॥ బండ్లమూడి మంచనార్య॥ శ్రీపాద కేశవార్య॥ వారణపూడి దేవరార్య॥ కోవతేట రామరార్య॥ గడ్డపల్లి పెద్దిభట్టు॥ తాళ్లూరి ఆదిత్యార్య॥ కామరాజు మాధవార్య॥ కంకంటిగట్ల అనంతార్య॥ కంద నడమంచనార్య॥ మేడూరి మాధవభట్టు॥ సపాదభాగి॥ ఏతే కౌశికగోత్రా॥ ప్రభువుల పోతయార్య॥ కోటి కెలపూడి మంచిభట్టు॥ భీమేశ్వరభట్ల సోమయాభట్టు॥ వ్రాలపల్లి సింగయార్య॥ అనవోత జోతమ్మ॥ రేటూరి కొమ్మయార్య॥ మారంపూడి రామయార్య॥ పూడుపూడి మల్లయార్య॥ ప్రభువుల ప్రోలిభట్టు॥ సాలస బొల్లయార్య॥ యీ సింగయార్య॥ ధూళిపాళ అన్నయార్య॥